APTEL 2009/31957

# నీలగిరి వార్త

మన కోసం మన వార్త తెలుగు దినపత్రిక
neelagirivartha@gmail.com



పాక్‌కు గుణపాఠం..
ప్రతి భారతీయుడి లక్ష్యం

2 లో..



యుద్ధం సమస్యకు
పరిష్కారం కాదు

2 లో..

ఏపీ & తెలంగాణ | ఎడిటర్ : గుంటోజు విష్ణుమూర్తి | శనివారం | 10 - 05- 2025 | సంపుటి : 15 | సంచిక : 278 | పేజీలు : 12 | వెల : 5/- | అసోసియేట్ ఎడిటర్ : చెన్నూరి అన్వేష్

# పాక్‌తున్న యుద్ధమేఘాలు

- ఆర్మీ హెడ్ క్వార్టర్స్..విమానాశ్రయాలు లక్ష్యంగా దాడులు
- సరిహద్దుల వెంట నిరంతరంగా కాల్పులు
- గురుద్వారాలపైనా దాడులకు యత్నం
- అన్నింటినీ సమర్థంగా తిప్పికొట్టాం
- పాక్కు కోలుకోలేని నష్టాం కలిగించాం
- భారతరక్షణ శాఖ వెల్లడి
- అధికారులతో అమిత్ షా చర్చలు

**న్యూఢిల్లీ- నీలగిరివార్త :**
భారత్‌లోని సరిహద్దు ప్రాంతాలను లక్ష్యంగా చేసుకొని గురువారం రాత్రి పాకిస్థాన్ డ్రోన్ దాడులకు తెగబడిందని, అయితే వాటిని ధీటుగా భారత సైన్యం తిప్పికొట్టిందని రక్షణశాఖ తెలిపింది. ఆపరేషన్ సింధూర్ కు సంబంధించి భారత ప్రభుత్వం వివరాలు వెల్లడించింది. జమ్మూకశ్మీర్, పంజాబ్, రాజస్థాన్, గుజరాత్‌లోని 36 ప్రాంతాలను లక్ష్యంగా చేసుకొని 300 నుంచి 400 డ్రోన్లతో పాక్ ఈ దాడులకు పాల్పడినట్లు భారత విదేశాంగ శాఖకార్యదర్శి విక్రమ్ మిస్రీ తెలిపారు. పాకిస్థాన్ తన పౌర విమానాలను రక్షణ కవచాలుగా ఉపయోగిస్తోందని వెల్లడించింది. ఆపరేషన్ సిందూర్‌కు సంబంధించి విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిస్రీ.. కర్నల్ సోఫియా ఖురేషీ, వింగ్ కమాండర్ వ్యోమికా సింగ్‌లతో కలిసి విలేకరుల సమావేశంలో ఈ వివరాలు వెల్లడించారు. భారత గగనతల రక్షణ వ్యవస్థలను పరీక్షించడం, నిఘా సమాచార సేకరణే లక్ష్యంగా ఈ దాడులు జరిగాయని తెలిపారు. భారత సరిహద్దుల్లో పాక్ ఉల్లంఘనలకు పాల్పడుతోంది. పాక్ దాడులను డ్రోన్లతో తిప్పికొట్టాం. పశ్చిమ సరిహద్దు ప్రాంతంలో పాక్ దాడులకు పాల్పడింది. లేహ్ నుంచి సర్‌క్రీక్ వరకు 36 చోట్ల దాడులు చేసింది. కైనటిక్, నాన్ కైనటిక్ సాధనాలతో

మిగతా 2వ పేజీలో..

## దేశరాజధాని ఢిల్లీలో అప్రమత్తం

### మాక్ డ్రిల్, సైరన్ల నిర్వహణకు ఏర్పాట్లు

**న్యూఢిల్లీ :**
భారత్-పాకిస్థాన్‌ల మధ్య ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్న వేళ ఏదైనా అత్యవసర పరిస్థితులను తలెత్తితే వాటిని ఎదుర్కొనేందుకు ఆయా రాష్ట్రాలు అప్రమత్తమవుతున్నాయి. సరిహద్దు రాష్ట్రాల్లో రాత్రి కరెంటు కట్, స్కూళ్ల మూత, ఉద్యోగులకు సెలవులు రద్దు వంటి చర్యలు తీసుకుంటున్నారు. ఈ క్రమంలో భారీ సంఖ్యలో బలగాలను మోహరించడం, కంట్రోల్ రూమ్‌లు, అనేక ప్రాంతాల్లో ఎయిర్ సైరన్ల ఏర్పాటు-, మాక్ డ్రిల్స్ నిర్వహించడంలో దేశ రాజధాని నిమగ్నమైంది. రాజధానిలోని ప్రభుత్వ కార్యాలయాలతో పాటు- కీలక స్థావరాల్లో భారీ భద్రతను ఏర్పాటు చేశారు. రద్దీగా ఉండే మార్కెట్లు-, రైల్వే స్టేషన్లు, మాల్స్, పార్కులు, మెట్రో స్టేషన్లలో నిఘాను పెంచారు. ఎటువంటి పరిస్థితులనైనా సమర్థంగా ఎదుర్కొనేందుకు వీలుగా 11 జిల్లాలను సంసిద్ధం చేస్తున్నారు. వీటితోపాటు నగర వ్యాప్తంగా ప్రజలను అప్రమత్తం చేసేందుకు వీలుగా సైరన్లను ఏర్పాటు చేసే పనిలో పడ్డారు. సైరన్లను అమర్చుతున్నాం. ఎత్తైన భవనాలపై ఏర్పాటు- చేసి, వీటి పనితీరును పరిశీలిస్తున్నాం. రానున్న రోజుల్లో మరిన్ని ప్రదేశాల్లో ఏర్పాటు- చేయనున్నాం. 11 జిల్లాల పరిధిలో ఇప్పటివరకు 10 సైరన్లు ఏర్పాటు- చేశాం. కొన్ని సైరన్ శబ్దాలు రెండు కి.మీలు, కొన్ని నాలుగు, మరికొన్ని 16 కి.మీ పరిధి వరకు వినిపిస్తాయని ఢిల్లీ రెవెన్యూ అధికారులు వెల్లడించారు. వీటికి సంబంధించి జిల్లా కలెక్టర్ కార్యాలయాల్లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు- చేశామని, ఇవి శబ్దం చేసినప్పుడు ఎలా స్పందించాలనే విషయంపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామని చెప్పారు.

- సరిహద్దుల్లో యుద్ధ మేఘాలు
- ఆర్మీ చీఫ్‌కు పూర్తి అధికారాలు
- రంగంలోకి టెరిటోరియల్ ఆర్మీ

**న్యూఢిల్లీ- నీలగిరివార్త :**
పాకిస్థాన్‌తో తీవ్ర ఉద్రిక్తత పరిస్థితుల నేపథ్యంలో భారత ఆర్మీ చీఫ్‌కు కేంద్రం మరిన్ని అధికారాలను అప్పగించింది. డ్రోన్లు, మిస్సైల్స్‌తో దాడులు చేసిన పాక్‌ను భారత్ సమర్థంగా అడ్డుకొంది. ఆ రెండూ విఫలం కావడంతో పాక్ మరో కుతంత్రానికి తెరదీసేందుకు ప్రయత్నిస్తున్నట్లు- తెలుస్తోంది. సరిహద్దు ప్రాంతాల్లో దాడులు చేసి భారత్‌ను ఇబ్బంది పెట్టాలనేదే పాక్ పన్నాగం. దీంతో ఆ దేశానికి అలాంటి అవకాశం ఇవ్వకుండా భారత ఆర్మీని మరింత దృఢంగా తయారు చేసేందుకు కేంద్రం నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు భారత ఆర్మీ చీఫ్‌కు మరిన్ని అధికారాలు అప్పగిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. అవసరమైతే టెరిటోరియల్ ఆర్మీని రంగంలోకి దించాలని స్పష్టం చేసింది. ఇందులోని అధికారులను, నమోదు చేసుకున్న సిబ్బందిని పిలిచేందుకు అధికారం కల్పించింది. రెగ్యులర్ ఆర్మీతో కలిసి పనిచేసేందుకు సిద్ధంగా ఉండాలని కేంద్రం సూచించింది. ఇప్పటి వరకు పలు సందర్భాల్లో టెరిటోరియల్ ఆర్మీ సిబ్బంది యుద్ధాల్లో పాల్గొంది. 1962, 1965, 1971 యుద్ధాల్లో భారత సైన్యంతో కలిసి పనిచేశారు. ప్రకృతి వైపరీత్యాల సందర్భంగానూ సేవలు అందించారు. ఇటీవల కేరళ వరదల్లో స్టార్ నటుడు మోహన్ లాల్ తనవంతు సేవలు అందించిన సంగతి తెలిసిందే. అతడు కూడా టెరిటోరియల్ ఆర్మీలో లెఫ్టినెంట్ కర్నల్ స్థాయి అధికారి. ఈ జాబితాలో పలువురు సెలబ్రిటీలు కూడా ఉన్నారు. భారత మాజీ కెప్టెన్ ఎంఎస్ ధోనీ, సచిన్ పైలట్, కపిల్ దేవ్, అనురాగ్ ఠాకూర్, అభినవ్ బింద్రా.. లెఫ్టినెంట్ కర్నల్ స్థాయిలో ఉన్నారు. కనీస అర్హత సర్వీస్ పూర్తి చేసిన వారికి పింఛనుతోపాటు ఇతర ప్రయోజనాలు అందిస్తారు. టె-రిటోరియల్ లేదా ప్రాదేశిక ఆర్మీ గురించి సింపుల్‌గా చెప్పాలంటే సైనిక రిజర్వ్ ఫోర్స్. దేశంలో క్లిష్టపరిస్థితులు ఎదురైనప్పుడు భారత ఆర్మీతో కలిసి ప్రత్యర్థితో తలపడేందుకు టెరిటోరియల్ ఆర్మీ సిద్ధంగా ఉంటుంది. ఇందులోని సిబ్బంది, అధికారులకు రెగ్యులర్ ఆర్మీ తరహాలోనే శిక్షణ ఇస్తారు. వీరంతా బయట ఉద్యోగాలు చేసుకుంటూనే వాలంటరీగా సైన్యంతో పనిచేస్తుంటారు. 1948లో భారత

మిగతా 2వ పేజీలో..

## ఉద్రిక్తతల మధ్య అందాల పోటీలు

- భారీగా భద్రతా ఏర్పాట్లు చేసిన తెలంగాణ ప్రభుత్వం
- హైదరాబాద్‌తో పాటు పలు ప్రాంతాల్లో గస్తీ తీవ్రతరం

**హైదరాబాద్, నీలగిరివార్త :**
భారత్, పాకిస్థాన్‌ల మధ్య ఉద్రిక్తతల నేపథ్యంలో మిస్ వరల్డ్ పోటీలకు భారీగా భద్రతా ఏర్పాట్లు చేశారు. అలాగే నగరంతో పాటు విమానాశ్రయం, పోటీలు నిర్వహించే ప్రాంతాల్లో భద్రతనుకట్టుదిట్టం చేశారు. ఉద్రిక్తతల నేపథ్యంలో పోటీల నిర్వాహక సంస్థ, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తీవ్ర ఒత్తిడికి గురవుతున్న వేల రాష్ట్ర ప్రభుత్వం ఆయా దేశాల నుంచి వచ్చిన వారందరి భద్రతకు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టింది. అయితే, హైదరాబాద్‌లోని వ్యూహాత్మక సంస్థల భద్రత, సామాన్య ప్రజల రక్షణకు అత్యంత ప్రాధాన్యమివ్వాల్సి ఉంటుంది. ఇలాంటి పరిస్థితుల్లో మిస్ వరల్డ్ పోటీలకు మూడు వారాలపాటు- పూర్తిస్థాయి భద్రత పెద్ద సవాల్గా నుంది. ఈ నేపథ్యంలో కేంద్రం సూచనల మేరకు నడుచుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోంది. గురువారం నాటి పరిస్థితులను చూసి పాకిస్థాన్‌లో ఉన్న అమెరికా పౌరులు సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని ఆ దేశ అధ్యక్షుడు ట్రంప్ సూచించారు.



దాంతో మిస్ వరల్డ్ ఆర్గనైజేషన్ సైతం పోటీలను కొనసాగిస్తే తలెత్తే సమస్యలపై ఆలోచిస్తోందని, అంతర్జాతీయంగా అభిప్రాయాలను సేకరిస్తోందని, రాష్ట్ర ప్రభుత్వంతోనూ ఎప్పటికప్పుడు చర్చిస్తోందని తెలిసింది. మిస్ వరల్డ్ వేడుకలకు 116 దేశాల నుంచి అందాల భామలు రావాల్సి ఉండగా.. గురువారం సాయంత్రానికి 109 మంది వచ్చినట్లు ప్రభుత్వం తెలిపింది. ఇంకా స్పాన్సరర్లు,

మిగతా 2వ పేజీలో..

## ధాన్యం సేకరణలో ప్రభుత్వం విఫలం

- జిల్లాకు ముగ్గురు మంత్రులు ఉన్నా శూన్యం
- ఎక్కడి సమస్యలు అక్కడే అన్నచందంగా పాలన
- స్థానిక ఎన్నికల్లో సత్తాచాటి బుద్ధి చెబుతాం
- ఖమ్మం పర్యటనలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

**ఖమ్మం- నీలగిరివార్త :**
ధాన్యం కొనుగోళ్లు చేయడంలో ప్రభుత్వం విఫలమైంది. రుణమాఫీ కూడా చేయలేక పోయారు. ఒక్క జిల్లాలో ముగ్గురు మంత్రులు ఉన్నారు, మన ప్రభుత్వం పోయాక ముగ్గురుకి పదవులు వచ్చాయి..అయినా సమస్యలు మాత్రం తీరడం లేదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ అన్నారు. తొందర్లోనే స్థానిక ఎన్నికలు వస్తాయని, స్థానిక ఎన్నికల్లో సీరియస్‌గా పోటీ చేస్తామని కేటీఆర్ అన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో 50 ఏళ్లు మోసపోయాం అని, మళ్లీ మోసపోవద్దని కేసీఆర్ చెప్పారని.. కానీ తాత్కాలికంగా మోసపోయాం అని పేరొన్నారు. ధాన్యం కొనుగోళ్లు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం అయిందని, రుణమాఫీ కూడా చేయలేకపోయిందని మండిపడ్డారు. రైతుబంధు మొదటి పంటకే గతి లేదు అని ఎద్దేవా చేశారు. పేదలకు అండగా నిలిచేది బీఆర్ఎస్ మాత్రమే అని కేటీఆర్ చెప్పుకొచ్చారు. ఖమ్మం జిల్లాలో పర్యటించిన కేటీఆర్ మీడియాతో మాట్లాడారు. పాకిస్థాన్‌తో యుద్ధ వాతావరణం ఉంది, రాజకీయాలు మాట్లాడాల్సిన సమయం కాదు ఇది. సీతారామ ప్రాజెక్టును కేసీఆర్ నిర్మాణం చేపట్టారు. డిప్యూటీ- సీఎం భట్టి మధిరలో గెలవడానికి బాండ్ పేపర్ మీద



సంతకాల చేసి నీటికి వచ్చిన వాగ్దానాలు చేశారు. 125 ఏళ్ల చరిత్ర గలిగిన పార్టీ అని భట్టి చెప్పారు.. ఇప్పుడు ఆ హామీలు ఏమయ్యాయి. 17 నెలల తర్వాత వున్న స్కీములు పోయాయి. ఇప్పుడు కేసీఆర్ కిట్ పోయింది. రైతుబంధు మొదటి పంటకే గతి లేదు. ఫ్రీ బస్, తులం బంగారం అన్నారు.. ఎటుపోయాయి. ఖమ్మం జిల్లా అంతా మార్పు అన్నారు. ఇప్పుడు ఏమి అయ్యింది' అని కేటీఆర్ ప్రశ్నించారు. అయిదేళ్లు

మిగతా 2వ పేజీలో..

## పేదరికం లేని సమాజామే నా లక్ష్యం

- పేదవారు పైకి వ్చేవరకు పోరాడుతా
- అభివృద్ధి చెందిన వారు పేదలకు సాయపడాలి
- పేదరికం చదువుకు అడ్డం కారాదన్నదే లక్ష్యం
- హంద్రీనీవా పనులను పరిశీలించిన చంద్రబాబు

**అనంతపురం - నీలగిరివార్త :**
పేదవాడు ఆకలితో ఉంటే సమాజానికి మంచిది కాదని ఎపి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తెలిపారు. ఆర్థిక అసమానతలు తగ్గించడమే తమ ప్రభుత్వం లక్ష్యం అని అన్నారు. పేదరికం వల్ల ఎవరికీ చదువుకోలేని పరిస్థితి రాకూడదని అన్నారు. అండదండలు లేక ఎంతో మంది యువత కూలీలుగా మారుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అనంతపురం జిల్లాలో హంద్రీనీవా పనులను పరిశీలించిన సీఎం.. అక్కడ జరుగుతున్న పనుల తీరును గమనించారు. ఈ సందర్భంగా ఏర్పాటు- చేసిన సభలో మాట్లాడుతూ.. సమాజాన్ని ఆసరా చేసుకొని బాగుపడిన వారు ఆలోచించాలి. ఇంకా ఎంతోమంది పేదరికంలో ఉన్నారు. పేదవాళ్లను పైకి తీసుకొచ్చేందుకు తమ పరిధిలో చేయూత ఇవ్వాలి. కింద స్థాయిలో ఉన్న 20శాతం మందికి అండగా నిలుద్దాం. సూచనలు, సలహాలే కాదు.. అవసరమైతే కాస్త డబ్బు ఖర్చు చేద్దాం. ఆర్థిక అసమానతలు తగ్గించడమే మా ప్రభుత్వ లక్ష్యం అని అన్నారు. పేదవారి జీవితాల్లో వెలుగులు తెచ్చేవరకు వారితోనే ఉంటానని చంద్రబాబు చెప్పారు. కష్టపడి చదువుకుని పైకి వచ్చినవారు ఎంతో మంది



ఉన్నారని, సరైన సమయంలో సరైన గైడెన్స్ ఉంటేనే జీవితంలో పైకి రాగలమని తెలియజేశారు. వాట్సప్ గవర్నెన్స్ ద్వారా అనేక సేవలు అందుబాటులోకి తెచ్చామని, మనం ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేదని పేర్కొన్నారు. టెక్నాలజీ సరిగా వాడుకుంటే మనం ముందుకెళ్లగలమన్నారు. మన భూముల్లో ఏయే పంటల పండుతాయో తెలుసుకునే టెక్నాలజీ వచ్చిందని, నేరాలు చేసి ఎవరూ తప్పించుకోలేరని, సిసి కెమెరాలు, డ్రోన్లు ఉన్నాయని చంద్రబాబు స్పష్టం చేశారు. పేదవాడు ఆకలితో ఉంటే సమాజానికి మంచిది కాదు. వారి జీవితాల్లో వెలుగులు తెచ్చేవరకు మీతోనే ఉంటా. కష్టపడి చదువుకుని పైకి వచ్చినవారు ఎంతోమంది ఉన్నారు. సరైన సమయంలో సరైన గైడెన్స్ ఉంటేనే జీవితంలో పైకి రాగలం. వాట్సప్ గవర్నెన్స్ ద్వారా అనేక సేవలు అందుబాటులోకి తెచ్చాం. పనుల కోసం మీరు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేదు. 2029 నాటికి పేదరికం లేని సమాజమే నా లక్ష్యం. ఆర్థిక అసమానతలను తగ్గిస్తాం. టె-క్నాలజీ సరిగా వాడుకుంటేనే మనం ముందుకెళ్లగలమని అన్నారు. శ్రీసత్యసాయి జిల్లాకు చెందిన జవాన్ మురళీ నాయక్ వీర మరణం పట్ల సీఎం చంద్రబాబు సభలో రెండు నిమిషాలు మౌనం పాటించి సంతాపం ప్రకటించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ

మిగతా 2వ పేజీలో..

## డిఫెన్స్ ఫండ్‌కు నెల జీతం విరాళం

- సిఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి నిర్ణయం
- ఆలయాల్లో ప్రత్యేక పూజలకు కొండా ఆదేశం

**హైదరాబాద్- నీలగిరివార్త :**
పాకిస్థాన్‌లోని ఉగ్రవాద శిబిరాలపై సైనిక దాడి నేపథ్యంలో తెలంగాణ కాంగ్రెస్ కీలక నిర్ణయం తీసుకుంది. నేషనల్ డిఫెన్స్ ఫండ్‌కు శాసనసభ్యులు, శాసనమండలి సభ్యులు ఒక నెల వేతనం విరాళంగా ఇవ్వాలని నిర్ణయించారు. విరాళం ఇచ్చే విషయంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , డిప్యూటీ- సీఎం భట్టి విక్రమార్క చర్చించారు. సీఎం సూచన మేరకు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీతో చర్చించి ఒక నెల వేతనాన్ని విరాళంగా ప్రకటించనున్నారు. ఇతర పార్టీల ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ఒక నెల వేతనాన్ని విరాళంగా ప్రకటించాలని ఈ సందర్భంగా కాంగ్రెస్ విజ్ఞప్తి చేసింది.మన భారత గడ్డ మీద పర్యాటకులను చంపిన తీవ్రవాదులను ఏరివేతే లక్ష్యంగా దేశ ఆర్మీ చేపట్టిన ఆపరేషన్ సిందూర్ టార్గెట్ విజయవంతం అయ్యేందుకు దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ కీలక ఆదేశాలు జారీ చేశారు. భారత ఆర్మీ చేపట్టిన ఆపరేషన్ సిందూర్ విజయవంతం కావాలని మన రాష్ట్రంలో ఉన్న ప్రతి దేవాలయంలో పూజలు చేయాలని మంత్రి ఆదేశించారు.



ఇంతటి సంక్లిష్టమైన సమయంలో భారత ఆర్మీకి అంతా అండగా నిలవాల్సిన సందర్భమన్నారు. పాక్‌లోని ఉగ్రవాద స్థావరాలపై భారత్ చేపట్టిన ఆపరేషన్ సిందూర్ రెండో దాడి విజయవంతం అవడం హర్షించదగ్గ విషయమని అన్నారు.మన ఆర్మీ బలగాలు సరిహద్దులో పెద్ద ఎత్తున పోరాడుతున్న సమయంలో వారి క్షేమం కోరి అంతా పూజలు చేయడం సందర్భోచితమని మంత్రి కొండా సురేఖ అన్నారు. తీవ్రవాదాన్ని యావత్ భారతమంతా ఉక్కు పిడికిలితో ఎదుర్కొన్నదన్నారు. ఈ సమైక్యత దేశ భద్రత విషయంలో రానున్న రోజుల్లో కూడా ఉంటుందన్నారు. తీవ్రవాదం ఏ రూపంలో ఉన్నా.. ఎక్కడ ఉన్నా

మిగతా 2వ పేజీలో..



## అవసరమైతే నేనూ వెళ్తా

- యుద్ధంలో నా సేవలు అందిస్తా
- మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రకటన

**హైదరాబాద్, నీలగిరివార్త :**
పాకిస్థాన్ తో భారత్ యుద్ధ నేపథ్యంలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. పాకిస్థాన్ దొంగ దాడులను ఇండియన్ ఆర్మీ ధీటుగా ఎదుర్కుందని ప్రశంసించారు. పూర్తి స్థాయి యుద్ధమే వస్తే.. అవసరం అయితే వెళ్లి బార్డర్ లో యుద్ధంలో పాల్గొంటానని సంచలన ప్రకటన చేశారు. ఇలాంటి క్లిష్ట సమయంలో మన ఇండియన్ ఆర్మీ సాహసాన్ని చూసి దేశం గర్విస్తోందని తెలిపారు. 'పహల్గాంలో పాకిస్థాన్ ప్రేరేపిత టెర్రరిస్టులు అత్యంత ఘాతుకానికి ఒడిగట్టారు. టెర్రరిస్టులు

మిగతా 2వ పేజీలో..

# అల్లు అరవింద్ ఉదారత

**రక్షణ దళాలకు విరాళం ఇస్తామని వెల్లడి**

**హైదరాబాద్- నీలగిరివార్త :** భారత్– పాక్ మధ్య చోటుచేసుకున్న తాజా పరిణామాలపై ప్రముఖ నిర్మాత అల్లు అరవింద్ స్పందించారు. భారత సైన్యానికి తమ మద్దతు ఉంటుందన్న ఆయన.. విరాళం కూడా ప్రకటించారు. తమ బ్యానర్‌లో తెరకెక్కి, శుక్రవారం విడుదలైన 'సింగిల్'సక్సెస్ మీట్‌లో మాట్లాడారు. ఆ సినిమా కలెక్షన్స్‌లో కొంత భాగాన్ని సైనికులకు అందజేస్తామన్నారు. మన సైనికులు దేశం కోసం పోరాడుతుంటే.. సినిమా విషయంలో మేం సెలబ్రేషన్స్ చేసుకోవడం సరికాదు అనిపించింది. సినిమాని ఆదరించిన ప్రేక్షకులకు కృతజ్ఞతలు తెలిపేందుకే ఈ ప్రెస్‌మీట్ పెట్టాం. ఈ ఉద్రిక్త పరిస్థితులకు ముందు మేం ఈ మూవీ రిలీజ్ డేట్ ప్రకటించాం. వాయిదా వేయడం మంచిదా, కాదా? అన్న దానిపై చర్చించాం. సినిమా కోసం వందల మంది పనిచేయడమే కాదు థియేటర్లపై వందల కుటు–ంబాలు ఆధారపడి ఉంటాయి. అందుకే ఎవరూ తప్పుగా అర్థంచేసుకోరనే ధైర్యంతో సినిమాని విడుదల చేశాం' అని అరవింద్ వివరణ ఇచ్చారు. శ్రీవిష్ణు హీరోగా తెరకెక్కిన రొమాంటిక్ కామెడీ చిత్రమిది.

## శంషాబాద్ విమానాశ్రయానికి బెదిరింపులు

**తనిఖీలు చేసి..భద్రత కట్టుదిట్టం**

**హైదరాబాద్ :** శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయానికి బాంబు బెదిరింపు వచ్చింది. విమానాశ్రయంలో బాంబు పెట్టినట్లు మెయిల్ ద్వారా సమాచారం అందింది. దీంతో అప్రమత్తమైన పోలీసులు, సీఐఎస్ఎఫ్ సిబ్బంది డాగ్, బాంబ్ స్క్వాడ్‌తో తనిఖీలు చేస్తున్నారు. మరోవైపు, భారత్– పాక్ సరిహద్దుల్లో నెలకొన్న తీవ్ర ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో ఇప్పటికే శంషాబాద్ విమానాశ్రయంలో అధికారులు భద్రతను కట్టుదిట్టం చేసారు. సీఐఎస్ఎఫ్ బలగాల పర్యవేక్షణను పెంచారు. 24 గంటల పాటు డేగ కళ్లతో విమానాశ్రయానికి భద్రత కల్పిస్తున్నారు. స్థానిక శాంతి భద్రతల విభాగం, ఇంటెలిజెన్స్, ఎస్‌బీ పోలీసుల సమన్వయంతో విమానాశ్రయానికి భద్రత కల్పించారు. విమానాశ్రయం చుట్టూ ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల ద్వారా భద్రతను పర్యవేక్షిస్తున్నారు. ప్రయాణికులు 3 గంటల ముందే విమానాశ్రయానికి చేరుకోవాలని అధికారులు సూచించారు. పౌర విమానయాన మంత్రిత్వ శాఖ ఆదేశాలతో ప్రయాణికులను క్షుణ్ణంగా తనిఖీ చేస్తున్నారు. శంషాబాద్ విమానాశ్రయం నుంచి శ్రీనగర్, అమృత్‌సర్, జోధ్‌పూర్, చండీగఢ్, రాజ్‌కోట్ వెళ్లే విమాన సర్వీసులను అధికారులు రద్దు చేశారు.

## తెలంగాణ భవన్‌లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు

**హైదరాబాద్ :** భారత్–పాకిస్థాన్ సరిహద్దుల్లో ఉద్రిక్తతల దృష్ట్యా దిల్లీలోని తెలంగాణ భవన్‌లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశారు. ఏపి కూడా ఇదే తరహాలె కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసింది. సరిహద్దు రాష్ట్రాల్లో ఉంటున్న లేదా చిక్కుకున్న తెలంగాణ వాసులకు సాయం చేసేందుకు, సమాచారం ఇచ్చేందుకు, వారికి అవసరమైన సేవలు అందించేందుకు ఈ కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేశారు. ఎలాంటి సాయం కావాలన్నా కంట్రోల్ రూమ్ నంబర్ 011-23380556ను సంప్రదించాలని సూచించారు. కంట్రోల్ రూమ్ నంబర్‌తో పాటు– రెసిడెంట్ కమిషనర్ ప్రైవేటు– సెక్రటరీ, లైజన్ హెడ్ నంబర్ 98719-99044, రెసిడెంట్ కమిషనర్ వ్యక్తిగత సహాయకుడి నంబర్ 99713-87500, తెలంగాణ భవన్‌లో లైజన్ ఆఫీసర్ నంబర్ 96437-23157, పబ్లిక్ రిలేషన్ ఆఫీసర్ నంబర్ 99493-51270ను సంప్రదించాలని అధికారులు ఓ ప్రకటనలో పేర్కొన్నారు.

## 11న తెలంగాణ ఎప్‌సెట్ ఫలితాలు

**హైదరాబాద్ :** తెలంగాణ ఎప్‌సెట్ ఫలితాల విడుదలకు ముహూర్తం ఖరారైంది. ఆదివారం ఉదయం 11 గంటలకు ఫలితాలను సీఎం రేవంత్ రెడ్డి విడుదల చేయనున్నారు. మే 11వ తేదీ ఉదయం 11 గంటలకు విద్యార్థులు సాధించిన ర్యాంకులు, మార్కుల జాబితాను విడుదల చేయనున్నట్లు– అధికారులు వెల్లడించారు. ఇటీవల తెలంగాణ ఎప్‌సెట్ ఇంజినీరింగ్, అగ్రికల్చర్– ఫార్మసీ విభాగాల ప్రిలిమినరీ కీ విడుదల చేసిన అధికారులు.. తాజాగా ఫలితాల విడుదలకు రంగం సిద్ధం చేశారు. తెలంగాణలో ఏప్రిల్ 29 నుంచి మే 4 వరకు ఈఏపీ సెట్ పరీక్షలు జరిగాయి. ఏప్రిల్ 29, 30 తేదీల్లో అగ్రికల్చర్, ఫార్మా ప్రవేశ పరీక్ష, మే 2 నుంచి 4 వరకు ఇంజినీరింగ్ ప్రవేశ పరీక్ష పరీక్షలు నిర్వహించారు. దాదాపు 3లక్షల మంది విద్యార్థులు ఈ పరీక్షలకు హాజరయ్యారు. మూల్యాంకనం తరవాత ఫలితాల ప్రకటనకు అధికారులు ఏర్పాటు చేశారు.

## ఉగ్రవాదాన్ని సహించేది లేదు

**భారత్, పాక్‌లు సంయమనంతో సాగాలి: చైనా**

**న్యూఢిల్లీ :** భారత్–పాకిస్థాన్‌ల మధ్య జరుగుతున్న సైనిక ఘర్షణపై చైనా స్పందించింది. చైనా విదేశాంగ మంత్రిత్వశాఖ ప్రతినిధి లిన్ జియాన్ మాట్లాడుతూ.. భారత్–పాక్ మధ్య నెలకొన్న పరిణామాలు ఆందోళన కలిగిస్తున్నాయన్నారు. ఉగ్రవాదం ఏ రూపంలో ఉన్నా చైనా వ్యతిరేకిస్తుందని తెలిపారు. పొరుగు దేశాలైన భారత్–పాక్ అంతర్జాతీయ చట్టాలను పాటిస్తూ.. శాంతి, స్థిరత్వం కోసం కృషి చేయాలని కోరారు. పరిస్థితిని మరింత క్లిష్టతరం చేసే చర్యలకు పాల్పడకుండా సంయమనం పాటించాలని సూచించారు. ఇరుదేశాల మధ్య ఉద్రిక్తతలను తగ్గించడానికి అంతర్జాతీయ సహకారం తీసుకోవాలన్నారు.

## యుద్ధ వార్తల కవరేజ్‌లో జాగ్రత్తలు

**సంయయమనంతో నడుచుకోవాలన్న రక్షణశాఖ**

**న్యూఢిల్లీ :** దేశ భద్రతకు సంబంధించిన యుద్ధవార్త సేకరణలో జాగర్తగా ఉండాలని జర్నలిస్టులను రక్షణశాఖ హెచ్చరించింది. అడుగడుగునా ప్రమాదం పొంచివున్న సమయంలో జాగరూకతతో విధులు నిర్వర్తించాలని సూచించింది. ఆపరేషన్ వార్తలు, దళాల కదలికల కవరేజీల విషయంలో మీడియా కొంత సంయమనం పాటించాలని రక్షణశాఖ ఓ ప్రకటనలో సూచించింది. 'భద్రతా దళాల ఆపరేషన్ల ఫలితాలను ప్రభావితం చేసే సమాచారాన్ని వెల్లడిస్తే.. వారి ప్రాణాలకు ముప్పు కూడా రావచ్చు. గతంలో కూడా కార్గిల్ యుద్ధం, 26/11 దాడులు, కాందహార్ హైజాక్ ఘటనలు అత్యుత్సాహపు రిపోర్టింగ్‌కు నిదర్శనగా నిలిచాయి. కేబుల్ టెలివిజన్ చట్టం ప్రకారం.. ఉగ్రవాద వ్యతిరేక ఆపరేషన్ల సమయంలో కేవలం అర్హత ఉన్న అధికారి సమయానుసారం బ్రీఫింగ్స్ ఇచ్చేందుకు అర్హులు. ఈ క్రమంలో అందరూ అప్రమత్తంగా వ్యవహరించి.. సున్నితంగా, బాధ్యతాయుతంగా కవర్ చేయాలని పేర్కొంది. మరోవైపు కేంద్ర ప్రభుత్వం కూడా ఆపరేషన్ సిందూర్ వేళ తప్పుడు వార్తలు ప్రచారంలోకి రాకుండా చర్యలు తీసుకొంటోంది. పీఐబీ ఫ్యాక్ట్ చెక్‌లు నిర్వహిస్తోంది. ఇంతకుముందు గుజరాత్‌లోని పోర్టు సహా, జలంధర్‌లో డ్రోన్, క్షిపణి దాడుల దృశ్యాలంటూ సోషల్ మీడియాలో పాక్ అనుకూల వ్యక్తులు వీడియోలు షేర్ చేసిన సంగతి తెలిసిందే. వీటిని భారత్ తిప్పికొట్టింది. పీఐబీ ఫ్యాక్ట్‌చెక్ చేసి.. అవన్నీ అవాస్తవమని తేల్చింది.

## ఐపిఎల్ నిరవధికంగా వాయిదా

**న్యూఢిల్లీ :** ఇండియన్ ప్రీమియర్ లీగ్–2025 సీజన్‌ను బీసీసీఐ నిరవధికంగా వాయిదా వేసింది ఇండో–పాక్ మధ్య నెలకొన్న ఉద్రిక్త పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని ఈ నిర్ణయం తీసుకుంది. భారత్–పాకిస్థాన్ యుద్ధం అంతకంతకూ ముదురుతుండటంతో ఐపీఎల్–2025ను కొనసాగిస్తారా.. లేదా.. అనే అనుమానాలు నెలకొన్నాయి. భద్రతా కారణాల రీత్యా నిన్న ఢిల్లీ క్యాపిటల్స్–పంజాబ్ కింగ్స్ మధ్య ధర్మశాలలో జరగాల్సిన మ్యాచ్‌ను బీసీసీఐ రద్దు చేసింది. దీంతో పూర్తి సీజన్‌ను నిలిపివేస్తారా అనే అనుమానాలు మొదలయ్యాయి. అందుకు తగ్గట్లే శుక్రవారం మీటింగ్ తర్వాత ఐపీఎల్–2025ను నిరవధికంగా వాయిదా వేసింది. మిగతా మ్యాచులు జరుగుతాయా.. లేదా అనేది స్పష్టత ఇవ్వలేదు. నిరవధికంగా వాయిదా వేస్తున్నామని చెప్పడంతో ఇక ఈ సీజన్ క్లోజ్ అయినట్లేనని విశ్లేషకులు అంటున్నారు.

## ఏడుగురిని కాల్చివేసిన భద్రతా బలగాలు

**న్యూఢిల్లీ :** భారత సైన్యం కొడుతున్న దెబ్బలకు పాకిస్తాన్‌కు చుక్కలు కనిపిస్తున్నాయి. పాకిస్తాన్ పెంపుడు కుక్కలైన టెర్రరిస్టులను సైన్యం ఏరిపారేస్తోంది. తాజాగా భారత్‌లోకి చొరబడ్డానికి ప్రయత్నించిన 7 గురు టెర్రరిస్టులను బార్డర్ సెక్యూరిటీ ఫోర్స్ అంతం చేసింది.శుక్రవారం పాక్ రేంజర్ల సాయంతో 7 గురు టెర్రరిస్టులు జమ్మూకాశ్మీర్‌లోని సాంబ సెక్టార్‌లోకి చొరబడ్డానికి ప్రయత్నించారు. అప్రమత్తం అయిన బార్డర్ సెక్యూరిటీ– ఫోర్స్ వారిని కాల్చిపడేసింది. ఆపరేషన్ సిందూర్ కారణంగా 100 మంది దాకా –టెర్రరిస్టులు బలయ్యారు.


# జర్నలిజంలో భగత్ సింగ్.











భగత్ సింగ్ ఆ పేరు స్మరిస్తేనే భారతీయుల హృదయాలు ఉత్తేజితమవుతాయి. 23 ఏళ్ల వయసులో ఉరికొయ్యల వూయలలుగిన విప్లవ వీరులు షహీద్ భగత్ సింగ్, రాజ గురు, సుఖ దేవ్ త్యాగాలు మరో నూరేండ్ల అయన భారత మాత హృదయంలో పదిలంగా ఉంటాయి. పారిశ్రామిక ప్రజాభద్రత వంటి కఠినమైన చట్టాలకు నిరంకుశ విధానాలకు నిరసనగా భగత్ సింగ్, భటుకేశ్వర్ దత్ లు పార్లమెంట్ లో బాంబులు వేసి తమ నిరసనను తెలుపుతూ అక్కడే ఉండి పట్టుబడటం లాహెూర్ కుట్ర కేసు, అసిస్టెంట్ సూపర్ డెంట్ పోలీస్ హత్య కేసులలో భగత్ సింగ్ సహా మిత్రులకు తర్వాత ఉరిశిక్ష అమలు కావడం అందరికి తెలిసిందే. పోరాట యోధుడు విప్లవ వీరుడిగా మనకు తెలిసిన భగత్ సింగ్ పోరుబాటలో జర్నలిస్ట్ గా సాగిన తన ప్రయాణం అందరికి తెలియకపోవచ్చు. స్వాతంత్ర్య పోరాట స్ఫూర్తిని, ఐక్యతను కాపాడితేనే మనం పురోగతి సాధిస్తాం అని జాతి, మతం, కులం పేరు మీద ప్రజలు విడిపోతే వారి మధ్య ద్వేషం రగులుకొని పతనానికి దారి తీసిందని చెప్పిన విప్లవకారుడు స్వాతంత్ర్య సమరయోధుడు సర్దార్ అజిత్ సింగ్ భగత్ సింగ్ కు చిన్ననాన. ఆంగ్లేయులు పై తిరుగుబాటు కారణంగా అజిత్ సింగ్ ఖైదు చేయబడటం, పిన్ని హర్నామ్ కౌర్ కు ఇచ్చిన మాట, జలియన్ వాలాబాగ్ మారణహెూమం ఘటనలతో చలించిపోయి ప్రాణం కన్నా దేశం మిన్న అని భగత్ పదహారేళ్ళ వయసులో ఇంటి నుంచి పారిపోయి మొదట కాన్పూర్ అనంతరం ఢిల్లీలో ఉంటూ అనేక ఆర్థిక ఇబ్బందుల నడుమ ప్రింటింగ్ ప్రెస్ పనిలో చేరుతారు. హిందీ, ఉర్దూ, పంజాబీ, ఆంగ్ల భాషలలో మంచి ప్రావీణ్యం ఉన్న భగత్ కీర్తి, గురు ముఖి, ప్రతాప్, వీర్ ప్రతాప్, అర్జున్, ప్రభ, మహారథి, చాంద్, మత్వాలా, అకాలీ, వందేమాతరం పత్రికలకు బైలైన్ లు విద్రోహి, బిఎస్ సింధు, బల్వంత్ సింగ్ వంటి మారుపేర్లతో కథనాలు అందించారు. అందులో అమరవీరులైన విప్లవ యోధుల జీవిత చరిత్రలు, స్వాతంత్ర్యం, సహాయ నిరాకరణ, ప్రజాస్వామ్యం, ఖిలాఫత్ ఉద్యమం, ఇతర విప్లవాత్మక ఉద్యమాలపై కథనాలు వ్రాయడం కనిపిస్తుంది. అనేక ముఖ్యమైన సమకాలీన సమస్యలపై ఆయన తరచుగా రాజకీయంగా ఉద్వేగభరితమైన మరియు సామాజికంగా పాతుకుపోయిన మరెన్నో రచనలు చేశారు. గణేష్ శంకర్ విద్యార్థి సంపాదకత్వంలో తన పాత్రికేయ నైపుణ్యాన్ని చిన్న వయసులోనే శిక్షణ పొంది తన విప్లవాత్మక రాజకీయ జీవితానికి సమాంతరంగా సాగిన తన సృజనాత్మక, అర్థవంతమైన పాత్రికేయ జీవితంలో భగత్ వివిధ హెూదాల్లో, దేశంలోని వివిధ ప్రాంతాల నుండి ప్రచురించబడిన డజనుకు పైగా ప్రతిష్టాత్మక వార్తా పత్రికలకు కథనాలు అందించారు అంటే అతిశయోక్తి కాదు. 1927లో కీర్తిలో ఇంట్రడక్షన్ టు ది హీరోస్ ఆఫ్ కాకోరి, ఆజాదీ కీ భైంట్ షాహాదతీన్ స్వేచ్ఛ కోసం త్యాగాలు అనే శీర్షికలు దేశవ్యాప్తంగా పెద్ద సంచలనంగా నిలిచాయి. అణచివేత, క్రూరమైన వలస పరిపాలన నడుమ నవజవాన్ భారత్ సభ స్థాపన, కార్మిక సంఘ కృషి, పత్రికలలో వ్యాస పరంపరలు ప్రచురించడం, తొలు బొమ్మలాట, కత్తర్ సింగ్ పేరిట చంద్రశేఖర్ అజాద్ సంతకాలతో కరపత్రాలు మొదలైనవన్నీ మాతృభూమి దాస్య శృంఖలాలు తెంచేందుకు వీరుల ప్రయత్నంలోని భాగాలే. దేశం కోసం మరణాన్ని సైతం ముద్దాడిన మహావీరులకు పాదాభివందనం...

- జర్నలిస్ట్
అనిల్ భగత్

## పాక్‌కు గుణపాఠం.. ప్రతి భారతీయుడి లక్ష్యం

**మహారాణా ప్రతాప్ జయంతి కార్యక్రమంలో యోగి**

**లక్నో :** పాకిస్థాన్‌కు తగిన గుణపాఠం చెప్పడం ప్రతి భారతీయుడి సంకల్పమని యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్ అన్నారు. తాజాగా లక్నోలో జరిగిన మహారాణా ప్రతాప్ జయంతి కార్యక్రమంలో మాట్లాడిన ఆయన శత్రుదేశంపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. భారత్ – పాక్‌ల మధ్య ఉద్రిక్తతలు మరింత తీవ్రమైన నేపథ్యంలో ఈ వ్యాఖ్యలు చేశారు. పాకిస్థాన్ ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తోందన్నారు. ఇటీవల దాడుల్లో మరణించిన ఉగ్రవాదుల అంత్యక్రియల్లో పాకిస్థాన్ ఉన్నతాధికారులు, రాజకీయ నాయకులు పాల్గొనడం అందరం చూశాం. ఇది వారి సిగ్గులేని చర్యకు నిదర్శనం. దాయాది దేశం (శీషశ) ఉగ్రవాదానికి ఆశ్రయం కల్పించడం మాత్రమే కాదు దాన్ని పెంచి పోషిస్తోంది. ఈ విషయం ప్రపంచం మొత్తం కళ్లారా చూసింది. ఉగ్రవాదంతో ప్రత్యక్ష సంబంధాలు ఉన్న పాక్.. ఇప్పుడు దాని ఉనికి కోసం పోరాడుతోంది. ఏప్రిల్




22న పహల్గాంలో జరిగిన దారుణం అందరినీ కదిలించింది. ఆ అనాగరిక చర్యకు పాల్పడిన వాళ్లను ఎట్టిపరిస్థితుల్లోనూ వదలకూడదని నరేంద్రమోదీ నిర్ణయించుకున్నారు. ఆ ఘటన జరిగిన నాటినుంచి పాకిస్థాన్‌కు గుణపాఠం చెప్పడమే ప్రతి భారతీయుడి సంకల్పంగా మారింది. మన సాయుధ దళాలు పాక్‌కు తగిన బుద్ధి చెప్పాయి. ప్రపంచం ముందు పాకిస్థాన్ ఒంటరిగా విలపిస్తోందని యోగి అన్నారు. ఈ పరిస్థితుల్లో అందరూ ఐక్యంగా ఉండాలని సాయుధ దళాలకు మద్దతు ఇవ్వాలని పౌరులను ఆదిత్యనాథ్ కోరారు. ప్రస్తుతం నెలకొన్న పరిస్థితుల్లో భారతీయులంతా బాధ్యతాయుతంగా ఉండాలి. ఇలాంటి సమయంలో వదంతులు వ్యాప్తించే అవకాశాలు ఉన్నాయి. వాటిపై అప్రమత్తంగా ఉంటూ ప్రధాని మోదీనాయకత్వంపై పూర్తి నమ్మకంగా ఉండాలి. ఈ పోరులో భారత్ కచ్చితంగా విజయం సాధిస్తుందని యోగి ఆదిత్యనాథ్ ధీమా వ్యక్తంచేశారు. మరోవైపు 'ఆపరేషన్ సిందూర్' దెబ్బకు పాక్ అతలాకుతలం అవుతోంది. ఆ దేశ ఆర్థిక పరిస్థితి కూడా అత్యంత దారుణంగా తయారైనట్లు– తెలుస్తోంది. అంతర్జాతీయ సంస్థల నుంచి రుణాల కోసం వెంపర్లాడుతోంది. తమకు ఆర్థికసాయం చేయాలని వేడుకుంటోంది. దీనిపై పాక్ పెట్టిన పోస్టులు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి.

## 'పాక్'తున్న యుద్ధమేఘాలు

**మొదటి పేజీ తరువాయి**

భారత్ పాక్ దాడుల్ని తిప్పికొట్టింది. పాక్ డ్రోన్లన్నీ టర్కీకి చెందినవి గుర్తించాం. బఠిండా సైనిక స్థావరంపై దాడికి యత్నించారు. అయితే, పాక్ దాడులను సమర్థంగా తిప్పికొట్టాం అని కల్నల్ సోఫియా ఖురేషి వెల్లడించారు.భారత మిలిటరీ బేస్‌లు టార్గెట్‌గా పాక్ దాడులు జరిగాయని సోఫియా ఖురేషి తెలిపారు. ఉత్తర ప్రాంతంలోని 26 ప్రదేశాలు టార్గెట్‌గా పాక్ దాడులు చేసిందని, పాక్ డ్రోన్లను భారత బలగాలు కూల్చివేశాయని వెల్లడించారు. ఇక, ఎయిర్ ఫోర్స్ వింగ్ కమాండర్ వ్యోమికా సింగ్ చెప్పిన వివరాల ప్రకారం భారత్ దాడిలో పాక్‌కు తీవ్ర నష్టం కలిగింది. పౌర విమానాలను కవచంగా చేసుకుని పాక్ దాడి చేసింది. కరాచీ-లాహోర్ మధ్య విమానాలు తిరుగుతున్నాయి. మన వాయుసేన ఎంతో సంయమనం పాటిస్తోంది. ఎయిర్ స్పేస్ మూసివేసినట్లు పాక్ తప్పుడు ప్రచారం చేస్తోందని వ్యోమికా సింగ్ తెలిపారు. ఇక, విదేశాంగ శాఖ కార్యదర్శి విక్రమ్ మిస్రి ఇచ్చిన వివరాల ప్రకారం.. గత రాత్రి పాకిస్థాన్ రెచ్చగొట్టే చర్యలకు దిగింది. పాక్ దాడులను సమర్థంగా తిప్పికొట్టాం. పలు భారత నగరాలు లక్ష్యంగా పాక్ దాడులు చేసింది. నిన్నటి దాడుల్లో పాకిస్థాన్‌కే ఎక్కువ నష్టం జరిగిందని అన్నారు. ప్రధానంగా ఆర్మీ హెడ్ క్వార్టర్లు, విమానాశ్రయాలు లక్ష్యంగా పాక్ దాడులు చేసిందన్నారు. సరిహద్దుల వెంట నిరంతరంగా పౌరులపై కాల్పులు సాగిస్తోందన్నారు. వీటన్నింటిన సైన్యం ధీటుగా ఎదుర్కొందన్నారు. ప్రాథమిక నివేదికల ప్రకారం తుర్కియేకు చెందిన 'ఆసిస్‌గార్డ్ సోంగర్' డ్రోన్లను ప్రయోగించినట్లు తెలిసిందన్నారు. కల్నల్ సోఫియా ఖురేషి అందించిన వివరాల ప్రకారం.. భారత్‌లోని సరిహద్దు జిల్లాలపై పాకిస్థాన్ డ్రోన్, క్షిపణి దాడులకు పాల్పడిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో అమృత్‌సర్‌లోని ఓ గ్రామంలో పంటపొలాల్లో గురువారం పేలని పదార్థాలను అధికారులు గుర్తించారు. అనంతరం సైన్యానికి సమాచారం అందించారు. వాటిని సేకరించిన భారత సైన్యం.. విజయవంతంగా నిర్వీర్యం చేసింది. ఆపరేషన్ సిందూర్'తో భారత్-పాక్ మధ్య తీవ్ర ఉద్రిక్తతలు కొనసాగుతున్నాయి. ఇకపోతే గురుద్వారాలపై దాడి చేయడం ద్వారా మతపరమైన ఉద్రిక్తతలకు పాక్ యత్నించిందని, అయితే దీనిని కూడా తిప్పికొట్టామని మిస్రీ తెలిపారు. ఇకపోతే అనేక రకాలుగా దుష్ప్రచారాలు, ఫేక్ వార్తల ప్రచారంతో పాక్ హంగామా సృష్టిస్తోందన్నారు. పాక్ రెచ్చగొట్టే చర్యలకు దీటుగా బదులిచ్చేందుకు కేంద్రం అత్యంత అప్రమత్తంగా వ్యవహరిస్తోంది. అన్ని అత్యవసర వ్యవస్థల పనితీరును ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తోంది. ఈ క్రమంలో వరుస భేటీలు జరుగుతున్నాయి. తాజాగా కేంద్ర హోంమంత్రి అమిత్ షా.. డైరెక్టర్ జనరల్ ఆఫ్ బీఎస్ఎఫ్, డైరెక్టర్ జనరల్ ఆఫ్ సీఐఎస్ఎఫ్, హోంశాఖలోని సీనియర్ అధికారులతో భేటీ అయ్యారు. సరిహద్దుల్లో , విమానాశ్రయాల్లో భద్రతా ఏర్పాట్లను సమీక్షించారు. ఈ సమావేశానికి జాతీయ భద్రతా సలహాదారు అజిత్ డోభాల్ కూడా హాజరయ్యారు. కేంద్రమంత్రి నివాసంలో ఈ భేటీ- జరిగింది. చొరబాటు ఘటనలు చోటుచేసుకుంటున్న తరుణంలో పాక్‌తో సరిహద్దు పంచుకుంటున్న ఆయా రాష్ట్రాలు ఇప్పటికే కీలక చర్యలు చేపట్టాయి. మన దేశంలోకి చొరబాటుకు యత్నించిన పాకిస్థాన్‌కు చెందిన వ్యక్తిని పంజాబ్ సరిహద్దు వద్ద బీఎస్ఎఫ్‌కు చెందిన జవాన్లు హతమార్చిన సంగతి తెలిసిందే. రాజస్థాన్‌లో 1,037 కిలోమీటర్లున్న పాక్ సరిహద్దును మూసివేశారు. ఎవరైనా సరిహద్దుల వద్ద అనుమానాస్పదంగా వ్యవహరిస్తే.. కాల్చివేసేలా ఉత్తర్వులు జారీ చేశారు. జమ్మూకశ్మీర్‌లోని సాంబ జిల్లాలో సరిహద్దు దాటి చొరబడేందుకు పాక్ ఉగ్రవాదులు చేసిన ప్రయత్నాలను బీఎస్ఎఫ్ తిప్పికొట్టింది. కనీసం ఏడుగురు ఉగ్రవాదులను మట్టుపెట్టినట్లు ఆ వర్గాలు వెల్లడించాయి. పాకిస్థాన్ నేడు కూడా నియంత్రణ రేఖకు ఆవలివైపు నుంచి భారీస్థాయిలో షెల్లింగ్ కొనసాగిస్తోంది. ముఖ్యంగా ఉరి, జమ్మూకశ్మీర్ ప్రాంతాల్లో వీటి తీవ్రత ఎక్కువగా ఉంది. చాలామంది ప్రజలు ఇప్పటికే ఈ ప్రాంతాల్లో ఇళ్లు ఖాళీ చేసి వెళుతున్నారు.

## యుద్ధం సమస్యకు పరిష్కారం కాదు

- దౌత్యమార్గాల ద్వారానే పరిష్కరించుకోవాలి
- ఆల్ ఇండియా ముస్లిం పర్సనల్ లా బోర్డ్

**న్యూఢిల్లీ- నీలగిరివార్త :**

ఏ సమస్యకు యుద్ధం పరిష్కారం కాదని, దౌత్య మార్గాల ద్వారా సమస్యలను పరిష్కరించుకోవాలని ఆల్ ఇండియా ముస్లిం పర్సనల్ లా బోర్డ్ ఎఐఎంపిఎల్‌బి శుక్రవారం పేర్కొంది. భారత్–పాక్ సరిహద్దుల్లో పెరుగుతున్న ఉద్రిక్తతపై బోర్డు ఆందోళన వ్యక్తం చేసింది. ఉగ్రవాదం మరియు అమాయక పౌరుల హత్య తీవ్ర ఆందోళన కలిగించే అంశమని పేర్కొంది. ఇస్లామిక్ బోధనలలో, ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు పొందిన గ్రంథాలలో, మానవ విలువలలో ఉగ్రవాదానికి స్థానం లేదని పేర్కొంది. ఇరు దేశాలు ద్వైపాక్షిక చర్చలు, ఇతర దౌత్య మార్గాల ద్వారా సమస్యలను పరిష్కరించుకోవాలని స్పష్టం చేసింది. యుద్ధం ఏ సమస్యకు పరిష్కారం కాదన్నది కూడా వాస్తవమని పేర్కొంది. దేశం, ప్రజల రక్షణ మరియు వారి రక్షణ కోసం తీసుకునే ప్రతి చర్యకు ఎఐఎంపిఎల్‌బి మద్దతు ఇస్తుందని ప్రకటించింది. క్లిష్టమైన సమయాల్లో ప్రజలు, రాజకీయ పార్టీలు, సాయుధ దళాలు మరియు ప్రభుత్వం కలిసి రావాలని స్పష్టం చేసినట్లు– బోర్డు పేర్కొంది. భారత్, పాకిస్తాన్‌ల మధ్య నెలకొన్న ఉద్రిక్తతలపై ఎఐఎంపిఎల్‌బి ఒక తీర్మానాన్ని ఆమోదించింది. గురువారం జరిగిన ఆఫీస్ బేరర్ల ప్రత్యేక ఆన్‌లైన్ సమావేశంలో ఈ తీర్మానాన్ని ఆమోదించినట్లు– తెలిపింది. తమ 'సేవ్ వక్ఫ్ క్యాంపెయిన్'ను యథావిధిగా కొనసాగిస్తామని, అయితే ప్రస్తుత పరిస్థితుల దృష్ట్యా బహిరంగ సమావేశాలు , కార్యక్రమాలను మే 16 వరకు వాయిదా వేస్తున్నట్లు– తెలిపింది.

# ధాన్యం సేకరణలో ప్రభుత్వం విఫలం

**మొదటి పేజీ తరువాయి**

మేము ప్రక్కకు ఉంటాము. ఆరు గ్యారెంటీ–లు, 420 హామీలు ఇచ్చారు. వాటిని మేము వదిలిపెట్టేది లేదు. రేవంత్ రెడ్డి మాదిరిగా ఏ సీఎం కూడా ఇలా మాట్లాడలేదు. ఢిల్లీకి పోతే రేవంత్ రెడ్డిని దొంగల మాదిరిగా చూస్తున్నారు అని అంటు–న్నారు. నిజమే రేవంత్ రెడ్డి దొంగే కదా. ఓ సీఎం అలా మాట్లాడవచ్చా. రేవంత్ రెడ్డిని చూస్తే కేంద్రం దొంగలా చూస్తోంది. ఒక్క ఓటు–కి శిక్ష అయిదేళ్లు. తొందర్లోనే స్థానిక ఎన్నికలు వస్తాయి, సీరియస్‌గా పోటీ– చేస్తాం. నాయకులూ ప్రజల్లో ఉండాలి, ధాన్యం కల్లాల వద్ద మనమే ఉండాలి. ఇక్కడ ఎమ్మెల్యేని గెలిపించాం, కాంగ్రెస్ లో చేరారు. భద్రాచలం ఉప ఎన్నిక వస్తుంది, ఉమ్మడి జిల్లా క్యాడర్ భద్రాచలం వెళ్లి గెలిపించుకుందాం. 50 ఏళ్లు మోసపోయాం, మళ్ళీ మోసపోవద్దని కేసీఆర్ చెప్పారు కానీ.. తాత్కాలికంగా మోసపోయాం. పేదలకు అండగా నిలిచేది బీఆర్ఎస్ మాత్రమే అని కేటీఆర్ చెప్పుకొచ్చారు

## సరిహద్దుల్లో యుద్ధ మేఘాలు

**మొదటి పేజీ తరువాయి**

టెరిటోరియల్ ఆర్మీ చట్టం ఆమోదించారు. ఆ తర్వాత 1949లో అధికారికంగా ప్రారంభమైంది. ప్రస్తుతం దాదాపు 50 వేల మంది వరకు ఈ ఆర్మీలో ఉన్నట్లు సమాచారం. వీరంతా రెగ్యులర్ ఆర్మీలో భాగమే అయినప్పటికీ.. నిరంతరం సైన్యంతోనే ఉండరు. అవసరమైన సందర్భాల్లో కదన, ప్రకృతి వైపరీత్యాల్లో రంగంలోకి దిగుతారు. టెరిటోరియల్ ఆర్మీ అధికారుల్లో పలువురు శౌర్య, విశిష్ఠ పురస్కారాలను అందుకొన్నారు.

## ఉద్రిక్తతల మధ్య అందాల పోటీలు

**మొదటి పేజీ తరువాయి**

అంతర్జాతీయ మీడియా రావాల్సి ఉంది. కొందరు పోటీల మధ్యలో చేరుకునేలా ఏర్పాట్లు చేసుకున్నారు. ఇప్పుడు హఠాత్తుగా విమానాల రూట్ల మార్పు, సర్వీసుల రద్దు ప్రభావం సైతం అందాల పోటీలపై ఉంటుందని భావిస్తున్నారు. షెడ్యూల్ ప్రకారం ఈ నెల 10న ప్రారంభ వేడుకల అనంతరం యువతులంతా 12వ తేదీ నుంచి నాగార్జునసాగర్‌లోని బుద్ధవనం, హైదరాబాద్‌లోని చార్మినార్, లాడ్‌బజార్, వరంగల్‌లోని వేయిస్తంభాల గుడి, రామప్ప ఆలయం, యాదగిరిగుట్ట, పోచంపల్లి, మహబూబ్‌నగర్‌లలో పర్యటించేలా ప్రణాళిక రూపొందించారు. ఇప్పుడున్న పరిస్థితుల్లో ఈ ప్రాంతాల్లో అందాల భామల పర్యటనకు కట్టుదిట్టమైన భద్రత కల్పించారు. ఇప్పటికే సిఎం రేవంత్ పోలీస్ ఉన్నతాధికారులతో సమీక్షించి ఆదేశాలు ఇచ్చారు.

## పేదరికం లేని సమాజామే నా లక్ష్యం

**మొదటి పేజీ తరువాయి**

సానుభూతి తెలిపారు. మురళీ నాయక్ కుటుంబానికి తమ ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. దేశాన్ని రక్షించగలిగిన సమర్థత ఉన్న నాయకుడు మోదీ ఒక్కరే. మన దేశం.. ఉగ్రవాదానికి ఎప్పటికీ వ్యతిరేకం. ప్రజాస్వామ్యంలో ఉగ్రవాదానికి స్థానం లేదు. ప్రపంచంలో ఉగ్రవాదానికి చోటులేదని మోదీ ఏనాడో చెప్పారు. ఆపరేషన్ సిందూర్ ద్వారా ఉగ్రవాదులను మట్టు–బెట్టిన ప్రభుత్వం కేంద్రంలో ఉంది. సరిహద్దుల్లో పాకిస్థాన్ కవ్వింపు చర్యలకు పాల్పడుతోంది. దేశానికి సేవ చేసేందుకు యువత సైన్యంలో చేరుతున్నారు. సైన్యానికి మనమంతా అండగా ఉంటూ.. వారి పోరాటానికి మద్దతు ఇవ్వాలని చంద్రబాబు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో మంత్రులు నిమ్మల రామానాయుడు,పయ్యావుల కేశవ్, స్థానిక ఎమ్మెల్యలు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిఎంకుగనంగాస్వాగతం పలికారు.

## డిఫెన్స్ ఫండ్‌కు నెల జీతం విరాళం

**మొదటి పేజీ తరువాయి**

కఠినంగా వ్యవహరించాలని తెలిపారు. మన దేశ పౌరుల మీద ఇటీవల కాశ్మీర్‌లో జరిగిన దాడికి నిరసనగా ఇండియన్ మిలటరీ చేపట్టిన ఆపరేషన్ సిందూర్ అందరూ స్వాగతిస్తున్నామన్నారు. తెలంగాణ మంత్రిగా కాదు, ఇంతటి గొప్ప దేశ పౌరురాలిగా ఈ చర్యపై చాలా సంతోషంగా భావిస్తున్నట్లు తెలిపారు. పుల్వామాలో మనం కోల్పోయిన వీర సైనికులను తిరిగి తీసుకురాలేమని.. వారి త్యాగం శాశ్వతమన్నారు. మనమున్నంత కాలం వారిని స్మరించుకుంటామని అన్నారు. ఆపరేషన్ సిందూర్ ద్వారా భారత్ తలెత్తి నిలిచిందన్నారు. ఏకత్వంతో, శక్తితో, నిశ్శబ్దమైన సంకల్పంతో మనల్ని ప్రపంచం నిలబెట్టిందని చెప్పుకొచ్చారు. ఇది కేవలం ప్రతిస్పందన కాదని.. ఒక ప్రతి సమాధానమని వెల్లడించారు. అయితే కేంద్ర ప్రభుత్వం ఈ విషయంలో చాలా మర్యాదగా ప్రవర్తించాల్సిన అవసరం ఉందన్నారు. దేశ భద్రత విషయంలో అందరినీ కలుపుకుపోవాలని.. ఎందుకంటే ఇది దేశానికి సంబంధించిన విషయమన్నారు. ఈ సమయంలో కాంగ్రెస్ పార్టీ ఎటు–వంటి రాజకీయం చేయాలని అనుకోవడం లేదని... చేయదు కూడా అని స్పష్టం చేశారు. తాము భారత ఆర్మీకి పూర్తి మద్దతుగా ఉన్నామని.. రానున్న రోజుల్లో కూడా ఉంటామన్నారు. అందుకే ఈరోజు తెలంగాణ రాష్ట్రంలోని ప్రతి గుడిలో, దేవాలయాలో ఆర్మీకి మంచి జరగాలని పూజలు చేస్తున్నామని మంత్రి కొండా సురేఖ పేర్కొన్నారు.

# అవసరమైతే నేనూ వెళ్తా

**మొదటి పేజీ తరువాయి**




నిరాయుధులైన వారిని కాల్చి చంపడం అమానవీయ చర్య. హిందూ, ముస్లింల మధ్య విభేదాలు పెంచడానికే ఇలాంటి పని చేశారు. దానికి ప్రతీకారంగా ఇండియా చేస్తున్న స్ట్రయిక్స్ అద్భుతం' అంటూ కొనియాడారు. నేను మిలటరీలో పని చేశా. నాకు యుద్ధం గురించి అవగాహన ఉంది. రఫెల్, డ్రోన్ లను మొన్న ఆపరేషన సింధూర్ లో వాడారు. కామికజెన్ డ్రోన్ లను కూడా వాడారు. మన బార్డర్ లో ఉండి టార్గెట్ ను చేజ్ చేశారు. బార్డర్ ను కూడా క్రాస్ చేయలేదు. హ్యామర్ అనే బాంబులను ఇండియన్ ఆర్మీ ఉపయోగించింది. 100 కిమీ వరకు టార్గెట్ ను సక్సెస్ చేశారు. మన రఫెల్ ను కూల్చేశాం అని పాక్ చేస్తున్న ప్రచారం ఉత్తదే. మన ఇండియన్ ఆర్మీ బలం ఏంటో ప్రపంచం చూసింది. ఇలాంటి సమయంలో అందరూ ఆర్మీకి మద్దతుగా ఉండాలి. ఎలాంటి ఫేక్ ప్రచారాలు నమ్మొద్దు. ఇలాంటి క్లిష్ట సమయంలో రాజకీయాలు చేయబోం. ఈ విషయంలో కేంద్ర ప్రభుత్వానికి సంపూర్ణ మద్దతు ఇస్తున్నాం' అంటూ ఉత్తమ్ చెప్పుకొచ్చారు.

printed, Published and Owned by GUNTOJU VISHNU MURTHY, Printed at V.M. PRINTERS Plot No : 08, Shiva shankar colony, Kuntloor( vil), Abdulpurmet(mdl), Rangareddy(dist). Telangana. Published at V.M.PUBLICATIONS Plot No : 108, Shiva shankar colony, Kuntloor( vil), Abdulpurmet(mdl),Telangana State. Pin : 501505, Editor : GUNTOJU VISHNU MURTHY, RNI No : APTEL/31957/2009. Cell No : 96765 49223.

NEELAGIRI VARTHA TELUGU DAILY neelagirivartha@gmail.com

# నీలగిరి వార్త

తెలుగు దిన పత్రిక

మన కోసం మన వార్త

తెలంగాణ ఉమ్మడి జిల్లాలు

శనివారం 10-5-2025

03



## విధి నిర్వహణలో మరణించిన పోలీసు వడ్ల శ్రీధర్ కుటుంబాన్ని ప్రభుత్వ పరంగా ఆదుకుంటాము

**రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్**





కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

విధి నిర్వహణలో మరణించిన పోలీసు వడ్ల శ్రీధర్ కుటుంబాన్ని ప్రభుత్వ పరంగా ఆదుకుంటామని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ అన్నారు. పాల్వంచ మండల కేంద్రానికి చెందిన గ్రేహౌండ్స్ కానిస్టేబుల్ వడ్ల శ్రీధర్ అంత్యక్రియల్లో పాల్గొన్న మంత్రి పొన్నం ప్రభాకర్, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ, జహీరాబాద్ ఎంపీ సురేష్ షట్కర్ విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన వడ్ల శ్రీధర్ కుటుంబానికి అండగా నిలుస్తామని తెలిపారు. చర్చల ద్వారా సమస్యలు పరిష్కరించుకోవాలని, హింసా మార్గాన్ని విడనాడాలని అన్నారు. మరణించిన శ్రీధర్ కుటుంబానికి 2.17 కోట్ల రూపాయలు ఆర్థిక సహాయం ప్రభుత్వం నుండి అందజేయ బడుతుందని తెలిపారు. కుటుంబంలో ఒకరికి ఉద్యోగంతో పాటు 300 గజాల ఇంటి స్థలాన్ని అందిస్తామన్నారు.
పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు. ప్రభుత్వ పోలీసు లాంఛనాలతో అంత్యక్రియలు జరుపుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్, ఎస్పీ రాజేష్ గ్రేహ్యాండ్ కమాండర్ ఆపరేషన్ రాఘవేందర్ రెడ్డి, ఓ ఎస్ డి దయానంద్, అదనపు ఎస్పీ చైతన్య రెడ్డి, డి.ఎస్.పి శంకరయ్య, జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి, అదనపు కలెక్టర్ రెవిన్యూ వి.విక్టర్, ఆర్డీఓ వీణ, పోలీసు, రెవిన్యూ, అధికారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## దేవరకొండ సిఓఈ కళాశాల విద్యార్థినిలను సన్మానించిన ఎమ్మెల్యే

**భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలి**

**కళాశాలకు పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలి**

**ప్రిన్సిపల్ అధ్యాపకులను అభినందించిన ఎమ్మెల్యే**





దేవరకొండ నీలగిరి వార్త

దేవరకొండ పట్టణంలోని గిరిజన బాలికల గురుకుల సిఓఈ కళాశాల విద్యార్థినిలు బైపిసి ద్వితీయ సంవత్సరం కే. అఖిల 996 /1000, జటావత్ కృష్ణవేణి 467/470 ఎంపీసీ మొదటి సంవత్సరం మంచి ఉత్తీర్ణత సాధించడం పట్ల వారిని శుక్రవారం దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్ శాలువాతో ఘనంగా సన్మానించి విద్యార్థులతోపాటు ప్రిన్సిపాల్ అధ్యాపకులను అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం బాలికల విద్య కోసం కృషి చేస్తుందని తెలిపారు గిరిజన బాలికలు ప్రభుత్వ కళాశాల పాఠశాలలో విద్యను అభ్యసించి మంచి మార్కులు సాధించడం గొప్ప విషయం అని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఎస్ . కళ్యాణి, అధ్యాపకులు సిహెచ్ మల్లికార్జున్, ఎం. కరుణాకర్ ఏ .గిరి , ఏ.అశోక్ రెడ్డి, ఏ.కోటేశ్వరరావు, ఏ. ప్రవీణ్ కుమార్, బి. యాదయ్య చారి , జే .జంపయ్య , సిహెచ్. శ్రీనివాస్, మరియు స్టాఫ్ విద్యార్థిని తల్లిదండ్రులు కే. రతన్, ధారాసింగ్ , జడ్పీటీసీ బుజ్జి లచ్చిరామ్ నాయక్, సీనియర్ నాయకులు పాప నాయక్, యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు కొర్ర రాం సింగ్ నాయక్, మాజీ ఎంపీటీసీ సీత్యా నాయక్,నాయకులు నాగేశ్వర్ రావు,కళాశాల ప్రిన్సిపాల్ కళ్యాణి, కళాశాల అధ్యాపక బృందం, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.




కామారెడ్డి నీలగిరి వార్త

రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మరియు ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ గారిని కలిసిన రవాణా శాఖ అధికారులు తమ సమస్యలు మంత్రికి విన్నవించుకున్నారు.
రహదారి భద్రత ను పెంపొందించడానికి కృషి చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యోగుల పక్షపాతి అన్నారు. ఏ సమస్య ఉన్నా తన దృష్టికి తీసుకొస్తే పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు.
ఈ సందర్భంగా రవాణా శాఖ అధికారులు శ్రీనివాస్ రెడ్డి ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ గారిని పొన్నం ప్రభాకర్ గారిని జహీరాబాద్ ఎంపీ సురేష్ షట్కర్ గారిని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కైలాస్ శ్రీనివాస్ రావ్ గారిని సన్మానించడం జరిగింది.

## భారతదేశంలో అత్యున్నత పురస్కారం అందుకున్న డాక్టర్ " మన్నె రవీంద్ర

- **వైద్య రంగంలో ఆయన సేవలు అభినందనీయం : కంచర్ల నాగేశ్వరరావుగౌడ్**
- **తెదేపాకు అత్యంత విశ్వాస పాత్రుడు డా " మన్నె : ముడమంచు గురవయ్య యాదవ్**
- **బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డా " మన్నె : మందా.మరియబాబు**
- **వీసా హెల్త్‌కేర్ ఎక్సలెన్స్ అవార్డు 2025 గ్రహీతగా ఎంపిక...**



బ్యూరో ఇంచార్జ్ (కంచర్ల నాగేశ్వరరావు గౌడ్) : నీలగిరి వార్త

వీసా హెల్త్‌కేర్ ఎక్సలెన్స్ అవార్డు పురస్కారం వైద్య రంగంలో అసాధారణమైన సేవలు మరియు పరిశోధనలకు అందించబడుతుంది. భారతదేశ వైద్యరంగంలోన్నే అత్యున్నత పురస్కారం ఇది. ఈ అవార్డు ఎంపికలో జాతి,వృత్తి, హోదా లేదా లింగంతో సంబంధం లేకుండా " అత్యుత్తమ స్థాయికి చెందిన అద్భుతమైన సేవ పనితీరును గౌరవిస్తూ " ఇవ్వబడుతుంది. అలాగే వివిధ రంగాల్లో అత్యున్నత కృషికిగాను ఈ అవార్డులను అందిస్తారు. ఈ నేపథ్యంలో భాగంగానే " వీసా హెల్త్‌కేర్ ఎక్సలెన్స్ అవార్డు 2025 " గ్రహీతగా ఎంపికైనా పశ్చిమ ప్రాంత ప్రాణదాత,ఆంధ్రప్రదేశ్ టెక్నాలజీ సర్వీసెస్ మాజీ చైర్మన్ ,జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ " డాక్టర్ మన్నె రవీంద్ర " కు ఈ యొక్క అత్యున్నత పురస్కారం అవార్డు లభించడం అనేది పశ్చిమ ప్రకాశం జిల్లా ఎంతో గర్వించదగ్గ విషయం. వైద్య వృత్తిలో సుమారుగా 50 సంవత్సరాలుగా లక్షలాదిమంది బడుగు బలహీన వర్గాల నిరుపేదల కుటుంబాల్లో సంజీవని వంటి దీపాలు వెలిగించిన సూర్యుడుగా,అవినీతిలో మచ్చలేని మనిషిగా,తెలుగుదేశం పార్టీలో అత్యంత విశ్వాస విధేయుడుగా కీర్తించబడే " డాక్టర్ మన్నె రవీంద్ర " కు ఈ అవార్డు రావడంతో పశ్చిమ ప్రకాశం ప్రజలు సర్వత్ర హర్షం వ్యక్తం చేశారు. శుక్రవారం నాడు " డాక్టర్ మన్నె రవీంద్ర " స్వగృహంలో మర్యాద పూర్వకంగా కలిసి పూలమాలు వేసి,శాలవులు కప్పి ఘనంగా సన్మానించడం జరిగింది. తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ముడమంచు బాలయ్య యాదవ్ ,ముడమంచు గురవయ్య యాదవ్ ,ముడమంచు గురుమూర్తి యాదవ్ ,ముడమంచు జాన్ బాబు యాదవ్ ,ముడమంచు శ్రీకాంత్ యాదవ్‌లు మరియు సార్డ్స్ ప్రతినిధులు మందా. మరియ బాబు,అందుగుల చిన్నబాబు,జనసేన పార్టీ జిల్లా అధికార ప్రతినిధి భీమిశెట్టి వెంకటేశ్వర్లు, పీపుల్స్ యాక్షన్ ఫోరం ఇండియా రాష్ట్ర మీడియా ఇంచార్జి కంచర్ల నాగేశ్వరరావుగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## జల్ హీ అమృత్ కార్యక్రమ లక్ష్యాలను అమలు చేయండి

**నగర మేయర్ గుండు సుధారాణి.**

**ఇంజనీరింగ్ అధికారుల తో సమావేశం.**

**ప్రాజెక్ట్ లో వివిధ కేటగిరిల ఏర్పాటు కు**

**అంచనాలు రూపొందించండి.**



వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

కేంద్ర ప్రభుత్వం అమృత్ 2.0 లో భాగంగా చేపడుతున్న జల్ హీ అమృత్ కార్యక్రమ లక్ష్యాలను అమలు చేయాలని నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి అన్నారు. కేంద్ర గృహ పట్టణాభివృద్ధి మంత్రిత్వ శాఖ ఆస్కి తో కలిసి నగరంలో చేపట్టనున్న అంశాల పై బల్దియా ప్రధాన కార్యాలయం లోని మేయర్ ఛాంబర్ లో స్మార్ట్ సిటీ, ఇంజనీరింగ్ అధికారులతో జరిగిన సమావేశం లో మేయర్ పాల్గొని సమర్థవంతం గా నిర్వహించుటకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భం గా మేయర్ మాట్లాడుతూ బల్దియా కమీషనర్ డాక్టర్ అశ్వినీ తానాజీ వాఖడే గురువారం హైదరాబాద్ లో సమావేశంలో హాజరైన తదుపరి చేసిన సూచనల మేరకు జల్ హీ అమృత్ కార్యక్రమం లో భాగం గా స్టార్ రేటింగ్ ర్యాంకింగ్ ప్రకారం అమృత్ నగరాలకు కేటాయించిన ర్యాంకింగ్ లో భాగం గా జిడబ్ల్యూ ఎంసీకు ప్రభుత్వం రూ. 3 కోట్ల కేటాయించి, అందులో రూ.2.10 కోట్లు మంజూరు చేసిన నేపథ్యంలో నగరంలోని5 ,15 ఏం ఎల్ డి ఎస్టిపి లలో ఆన్లైన్ కంటినీయస్ మానిటరింగ్ సిస్టమ్ (ఓ సి ఈ ఏం ఎస్) ఏర్పాటు కు,ఎస్ టి పి భవనాల మీద సోలార్ ఎనర్జీని తయారు చేయడం కోసం ప్యానెల్స్ ను ఏర్పాటు చేసి ప్రతి రోజు 70 కిలో వాట్స్ ఉత్పతి చేసే యూనిట్ కు, 15 ఏం ఎల్ డి ప్లాంటు యందు మురికి నీటిని శుద్ధీకరించి పరిశ్రమలకు పంపడానికి వీలుగా (రీ యూజ్) ఏర్పాటు చేయుటకు మొత్తం గా రూ.3 కోట్లకు ప్రతిపాదనలు పంపించాలని అధికారులకు సూచించారు.
ఈ కార్యక్రమం లో ఇంచార్జి ఎస్ ఈ శ్రీనివాస్, స్మార్ట్ సిటీ పి ఎం సి ఆనంద్ ఓలేటి తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది

- **త్వరలో అక్రెడిటేషన్లు, ప్రొఫెషనల్ కమిటీల ఏర్పాటు**
- **టీయూడబ్ల్యూజే ప్రతినిధి బృందానికి మంత్రి పొంగులేటి హామీ**



వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

జర్నలిస్టుల సంక్షేమానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని, ఒక్కొక్కటిగా వాటి పరిష్కారానికి కృషి చేస్తామని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార మరియు పౌర సంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి హామీ ఇచ్చారు. శుక్రవారం తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం (టీయూడబ్ల్యూజే) రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కె. విరాహత్ అలీ, కే.రాంనారాయణల నేతృత్వంలో యూనియన్ ప్రతినిధి బృందం మంత్రి శ్రీనివాస్ రెడ్డితో సచివాలయంలోని ఆయన ఛాంబర్ లో సమావేశమై జర్నలిస్టుల వివిధ సమస్యలపై చర్చించింది. ఎన్నికల సమయంలో, కాంగ్రెస్ మేనిఫెస్టోలో జర్నలిస్టుల సంక్షేమాన్ని పొందుపర్చడంతో జర్నలిస్టులు ఎంతో హర్షించారని, అయితే ప్రభుత్వం ఏర్పడి ఏడాదిన్నర అవుతున్నా ఇంకా ఏ ఒక్క సమస్యకు పరిష్కారం లభించకపోవడంతో జర్నలిస్టుల్లో నిరాశ చోటుచేసుకుందని విరాహత్, రాంనారాయణలు ఆవేదన వ్యక్తం చేశారు. అక్రెడిటేషన్ల నియమావళి రూపకల్పనా కోసం ప్రభుత్వం కమిటీ వేసిందని, ఆ కమిటీ నివేదిక సమర్పించి నెల రోజులు గడుస్తున్నా ఇంకా జీవో జారీ కాలేదన్నారు. గత ప్రభుత్వం జారీ చేసిన అక్రెడిటేషన్లను ఏడాదిన్నర కాలంగా జర్నలిస్టులు రెన్యూవల్ చేసుకుంటున్న పరిస్థితి నెలకొందన్నారు. వెంటనే కొత్త అక్రెడిటేషన్లు జారీ చేసేందుకు చర్యలు చేపట్టాలని వారు కోరారు. జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలకు వ్యతిరేకంగా ఇటీవల సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు కేవలం అర్బన్ ప్రాంతాల్లో సొసైటీల వరకే వర్తిస్తుందని, గ్రామీణ ప్రాంతాల్లో పనిచేస్తున్న జర్నలిస్టులకు కాదని వారు మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. జర్నలిస్టులు తమ విధులను స్వేచ్ఛగా నిర్వర్తించేందుకు గాను వారికి రక్షణ కల్పించేందుకు, సామాజిక సేవలో నిమగ్నమైన జర్నలిస్టుల సంక్షేమం కోసం ఉమ్మడి రాష్ట్రంలో అప్పటి ప్రభుత్వాలు అనేక జీవో లు జారీ చేసి ప్రత్యేక కమిటీలను ఏర్పాటు చేశాయని, గత పదేళ్లుగా వాటిని నిర్వీర్యం చేసారని వారు మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. జర్నలిస్టులపై దాడుల నిరోధక హైపవర్ కమిటీ, వర్కింగ్ జర్నలిస్ట్స్ వెల్ఫేర్ ఫండ్ కమిటీ, వేజ్ బోర్డు సిఫారసులను పర్యవేక్షించే త్రైపాక్షిక కమిటీని ఏర్పాటు చేయాలని వారు విజ్ఞప్తి చేశారు. చిన్న, మధ్యతరగతి పత్రికల బిల్లులు పెండింగులో ఉండడం, అప్‌గ్రేడేషన్ ప్రక్రియ జరగక పోవడంతో వాటి నిర్వాహకులు ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని వారు తెలిపారు. రంగారెడ్డి జిల్లా అబ్దుల్లాపూర్ మెట్ మండలం మునగనూరు గ్రామ శివారులో ఎల్.బి.నగర్ జర్నలిస్టులకు ఏడాదిన్నర క్రితం ఇంటి స్థలాలు కేటాయించగా వారు ఇండ్లను సైతం నిర్మించుకున్నారని, అయితే ఆ స్థలాలను ఖాళీ చేయాలని గత కొన్ని రోజుల నుండి రెవెన్యూ అధికారులు లబ్ధిదారులను మానసిక ఆందోళనకు గురిచేస్తున్నారని, వెంటనే ఈ సమస్యకు పరిష్కారం చూపాలని వారు మంత్రిని కోరారు. టీయూడబ్ల్యూజే విన్నవించిన ఆయా సమస్యలపై సానుకూలంగా స్పందించిన మంత్రి శ్రీనివాస్ రెడ్డి, త్వరలోనే వాటి పరిష్కారానికి చర్యలు చేపడతామని భరోసా ఇచ్చారు. మంత్రిని కలిసిన ప్రతినిధి బృందంలో యూనియన్ రాష్ట్ర కార్యదర్శులు కే. శ్రీకాంత్ రెడ్డి, జి. మధు గౌడ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఏ. రాజేష్, రాష్ట్ర చిన్న, మధ్యతరగతి పత్రికల సంఘం అధ్యక్షులు యూసుఫ్ బాబు, రాష్ట్ర నాయకులు మాతంగి దాస్, హెచ్.యూ.జే అధ్యక్షులు శిగా శంకర్ గౌడ్ లు పాల్గొన్నారు.

# రవాణా శాఖ అధికారులు తమ సమస్యలు మంత్రికి విన్నవించుకున్నారు



కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:
రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మరియు ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ ని కలిసిన రవాణా శాఖ అధికారులు తమ సమస్యలు మంత్రికి విన్నవించుకున్నారు. రహదారి భద్రత ను పెంపొందించడానికి కృషి చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యోగుల పక్షపాతి అన్నారు. ఏ సమస్య ఉన్నా తన దృష్టికి తీసుకొస్తే పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా రవాణా శాఖ అధికారులు శ్రీనివాస్ రెడ్డి ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ ని పొన్నం ప్రభాకర్ ని జహీరాబాద్ ఎంపీ సురేష్ షట్కర్ ని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కైలాస్ శ్రీనివాస్ రావ్ ని సన్మానించడం జరిగింది.

# వీఆర్ఏ వారసులకు ఉద్యోగాలు ఇవ్వండి



**టి ఎన్ టి యు సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శీతల రోషపతి**

నీలగిరి వార్త,హుజూర్ నగర్
81 జీవో ప్రకారం వీఆర్ఏ వారసులకు లకు ఉద్యోగాలు వెంటనే ఇవ్వాలని టి ఎన్ టి యు సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శీతల రోషపతి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ నియోజకవర్గ కేంద్రంలో గురువారం రాత్రి పొద్దున తర్వాత వీఆర్ఏ ల రాష్ట్ర కమిటీ సమావేశం జరిగింది.పూర్వం వీఆర్ఏ ల గౌరవ అధ్యక్షుడు టి ఎన్ టి యు సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శీతల రోషపతి మాట్లాడుతూ జీవో నెంబర్ 81 ప్రకారంగా 61 సంవత్సరాలు పైబడిన వీఆర్ఏ కుటుంబాల వారసులకు వెంటనే ఉద్యోగాలు ఇవ్వాలని,గత ప్రభుత్వం తీసుకొచ్చిన జి ఓ లో ప్రకారం రెగ్యులర్ చేస్తామని తీసుకొచ్చినా ఈ రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికి అమలు చేయకపోవడం అన్యాయమని అన్నారు.వీఆర్ఏ లు తమ పేస్కేల్ కోసం పోరాడుతున్నప్పుడు అప్పటి పిసిసి అధ్యక్షుడిగా ఉన్న రేవంత్ రెడ్డి తమ పోరాటానికి మద్దతు తెలిపి న్యాయమైన సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారని,ఇప్పుడు కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన 16 నెలలు అయిందని,వీఆర్ఏ ల సమస్యలు పరిష్కారానికి ఒక్క కమిటీని వేసిన ప్రభుత్వం 13 నెలలు గడిచిన అతిగతి లేదని విమర్శించారు.వీఆర్ఏ కుటుంబాలకు వారసులు ఎంతో ఆశతో ఎదురుచూస్తున్నారని,ప్రభుత్వం వెంటనే వీరికి ఉద్యోగాలు ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని,రాష్ట్ర మొత్తం మీద 20 వేల మంది వీఆర్ఏ లు ఉండగా అందులో 16,000 మందిని రెగ్యులర్ చేశారని, మిగిలినవారికి ఇంతవరకు పర్మిట్ చేయలేదని,2014 సంవత్సరం నుండి చనిపోయిన విఆర్ఏ ల వారసులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని కోరారు.

ఇటీవల జరిగిన అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో రెవిన్యూ మంత్రి భూ భారతి తెచ్చిన అనంతరం వీరిని పర్మనెంట్ చేస్తామని అన్నారని,వెంటనే మాట నిలబెట్టుకోవాలని కోరారు.ఈనెల 20వ, తేదీన దేశవ్యాప్తంగా జరిగే సమ్మెలో విఆర్ఏ లు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వీఆర్ఏ రాష్ట్ర నాయకులు లక్ష్మీమల్ల నరసింహారావు, చెన్నయ్య,సతీష్,దుర్గారావు,వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ శ్రీ శ్రీ ఉండ్రుగొండ లక్ష్మీనరసింహస్వామి జయంతి ఉత్సవాలను జయప్రదం చేయాలి



నీలగిరి వార్త, సూర్యాపేట:-
ఉండ్రుగొండ లక్ష్మీ నరసింహస్వామి దేవాలయ అభివృద్ధి కమిటీ, ఉండ్రుగొండ గిరిదుర్గం అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో కరపత్రం ఆవిష్కరణ చేశారు. శ్రీశ్రీశ్రీ ఉండ్రుగొండ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం, ఉండ్రుగొండ గిరిదుర్గ అభివృద్ధి కమిటీ సంయుక్త ఆధ్వర్యంలో మే 10నుంచి మే 12, వరకు మూడు రోజులపాటు అత్యంత వైభవంగా జరిగే శ్రీ లక్ష్మీనరసింహస్వామి మహోత్సవాలను జయప్రదం చేయాలని శ్రీశ్రీశ్రీ ఉండ్రుగొండ లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు చకిలం కృష్ణకుమార్, వ్యవస్థాపక అధ్యక్షులు, ఉండ్రుగొండ గిరిదుర్గం అభివృద్ధి కమిటీ గౌరవ అధ్యక్షులు ఆదూర్తి రామయ్యా లు కోరారు. జిల్లా కేంద్రంలోని సంతోషి మాత దేవస్థానంలో శుక్రవారం ఉండ్రుగొండ లక్ష్మీనరసింహస్వామి దేవాలయ అభివృద్ధి కమిటీ, ఉండ్రుగొండ గిరిదుర్గం అభివృద్ధి కమిటీ సంయుక్త ఆధ్వర్యంలో కరపత్రం ఆవిష్కరించి మాట్లాడారు.మే 10, 2025 సాయంత్రం 5:00 గంటలకు సూర్యాపేట పట్టణంలోని సంతోషిమాత దేవస్థానం నుంచి నగర సంకీర్తనలు ప్రారంభమవుతాయని తెలిపారు. మే 11, 2025 నరసింహస్వామి జయంతి సందర్భంగా ఉండ్రుగొండ ఆలయంలో ప్రత్యేక ఆరాధనలు, సాయంత్రం 5:00 గంటలకు స్తంభోద్భవ స్తోత్ర పారాయణం, రాత్రి 8:00 గంటలకు వెన్నెల కాంతిలో కళ్యాణోత్సవం, మే 12, 2025 (సోమవారం - వైశాఖ పూర్ణిమ): ఉదయం 10:00 గంటలకు శ్రీ సుదర్శన సహిత లక్ష్మీనరసింహ హోమం అత్యంత వైభవంగా నిర్వహించబడుతుందని భక్తులు అధిక సంఖ్యలో హాజరై స్వామివారి పాత్రకు కృపకు పాత్రులు కాగలరని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉండ్రుగొండ శ్రీశ్రీశ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయ అభివృద్ధి కమిటీ కోశాధికారి బంధకవి కృష్ణమోహన్, ఉండ్రుగొండ గిరిదుర్గ అభివృద్ధి కమిటీ ప్రధాన కార్యదర్శి మహేశ్వరం రవిచంద్ర, ఉపాధ్యక్షులు రాచర్ల కమలాకర్, చల్లా లక్ష్మీకాంత్, సభ్యులు చకిలం వెంకటేశ్వర్లు, గుండా శ్రీనివాస్, నూక వెంకటేశం గుప్తా, గోపారపు రాజు, దేవరశెట్టి సోమయ్య, పబ్బ ప్రకాష్, అబ్బురి వినోద్ తదితరులు పాల్గొన్నారు.

# స్పెషల్ డ్రైవ్ ద్వారా 130 పోగొట్టుకున్న మొబైల్ ఫోన్ల రికవరి

- బాధితులు జిల్లా పోలీసు కార్యాలయానికి వచ్చి పోగొట్టుకున్న మొబైల్ పొందవచ్చు
- జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర





కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:
సెల్ ఫోన్ పోయిన, చోరీకి గురైన ఆందోళన చెందవద్దని సి ఈ ఐ ఆర్ ద్వారా తిరిగి పొందవచ్చని జిల్లా ఎస్పీ అన్నారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమం లో పోగొట్టుకున్న, చోరికి గురైన 130 మొబైల్ ఫోన్లను ( సుమారు 20 లక్షల విలువ గల) స్వాధీనం చేసుకొని బాధితులకు అప్పగించడం జరుగుతుంది అని తెలియజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... పోయిన సెల్ ఫోన్ పట్ల అశ్రద్ధ చేస్తే ఇది వ్యక్తిగత, సామాజిక భద్రతకు భంగం కలుగుతుందన్నారు. మొబైల్ పోయిన లేదా చోరీకి గురైన వెంటనే సంబంధిత పోలీసు స్టేషన్ కు వెళ్ళి దరఖాస్తు ఇవ్వాలి మరియు సిమ్ కార్డ్ బ్లాక్ చేసి అదే నంబరు గల కొత్త సిమ్ తీసుకోవాలి. తద్వారా పోయిన మొబైల్ ఫోన్ల ఐఎంఈఐ వివరాలు సి ఈ ఐ ఆర్ వెబ్సైట్ లో బ్లాక్ చేయడం వలన పోగొట్టుకున్న మొబైల్ సులబంగా దొరికే అవకాశం ఉన్నది. జిల్లా పోలీసు కార్యాలయములో పోయిన సెల్ ఫోన్ల రికవరీ కోసం ఇన్స్పెక్టర్ స్థాయి అధికారి ఆధ్వర్యంలో ఒక ఆర్ఎస్ఐ, 10 మంది కానిస్టేబుల్స్ తో ప్రత్యేక టీం ఏర్పాటు చేయడం జరగిందని అన్నారు. గత (3) రోజులలో ఈ టీం అధికారులు 130 ఫోన్ లను రికవరీ చేయడం జరిగింది అన్నారు. ఈ సందర్భంగా 130 మొబైల్ ఫోన్ల రికవరీ చేయడంలో ప్రతిభ కనబరిచినటీం సభ్యులు అందరినీ జిల్లా ఎస్పీ అభినందించడం జరిగింది. ఇప్పటి వరకు రికవరీ చేసిన ఫోన్ల వివరాలను బాధితులకు తెలిజేయడం జరుగుతుంది. వారు జిల్లా పోలీసు కార్యాలయానికి వచ్చి ఆర్ ఎస్ ఐ శ్రీ. బాలరాజ్ ని సంప్రదించి (8712686114) ఫోన్ కు సంభంధించిన వివరాలు చూపించి తీసుకొనగలరు.

# భూ భారతి చట్టం ప్రకారం వచ్చిన అర్జీలను చట్ట ప్రకారం పరిశీలించి చర్యలు చేపట్టాలి



జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్



కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:
భూ భారతి చట్టం ప్రకారం వచ్చిన అర్జీలను చట్ట ప్రకారం పరిశీలించి చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. శుక్రవారం లింగంపేట్ ఎంపీడీఓ సమావేశ మందిరంలో రెవిన్యూ టీమ్ లతో సమావేశం నిర్వహించారు. గత నెల 17 నుండి 30 వరకు లింగంపేట్ మండలంలో భూ భారతి చట్టం ప్రకారం 23 రెవిన్యూ గ్రామాల్లో పైలెట్ ప్రాజెక్టు క్రింద రెవిన్యూ సదస్సులు నిర్వహించి భూములకు సంబంధించిన అర్జీలను స్వీర్ణించారని, అట్టి చట్టం ప్రకారం 4225 దరఖాస్తులు రావడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. ఆయా అర్జీలను పరిశీలించి పరిష్కరించడానికి 9 టీమ్ లను ఏర్పాటు చేసి, దరఖాస్తుల ప్రకారం భూములను పరిశీలించడం జరుగుచున్నదని తెలిపారు. ఇప్పటి వరకు 1443 దరఖాస్తులకు సంబంధించిన క్షేత్ర పర్యటన చేసి భూములను పరిశీలించడం జరిగిందని తెలిపారు. మిగతా దరఖాస్తు లకు సంబంధించిన వాటిని త్వరగా పరిశీలించాలని అన్నారు. అటవీ క్షేత్రాల్లోనూ భూముల ను జాయింట్ సర్వే చేయాలనీ సూచించారు. దీర్ఘకాలిక పెండింగు దరఖాస్తులను కూడా పరిశీలించాలని తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవిన్యూ) వి.విక్టర్, సబ్ కలెక్టర్ కిరణ్మయి, ఆర్డీఓ ప్రభాకర్, భూ భారతి ప్రత్యేక అధికారి రాజేందర్, ల్యాండ్ సర్వే సహాయ సంచాలకులు శ్రీనివాస్, అటవీ అభివృద్ధి అధికారి రామకృష్ణ, తహసీల్దార్లు, రెవిన్యూ, అటవీ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# కొత్తపేట్‌లో ఘనంగా ఉడ్ ల్యాండ్ షోరూం ప్రారంభం





ఎల్బీనగర్ నీలగిరి వార్త (మే 9):
ప్రముఖ బ్రాండెడ్ షూస్ కంపెనీ ఉడ్ ల్యాండ్ హైదరాబాద్ నగరంలో తమ 11వ శాఖను కొత్తపేటలో శుక్రవారం ఘనంగా ప్రారంభించింది. ఈ ప్రారంభోత్సవానికి తుఫాన్ హెచ్చరిక సినిమా హీరో రాఖీ, హీరోయిన్లు సుహానా, రేణు, డైరెక్టర్ జగదీష్, ప్రొడ్యూసర్లు శ్రీనివాస్, రజనీకాంత్ ముఖ్య అతిథులుగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి షోరూం ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. కొత్తపేటలో ఉడ్ ల్యాండ్ షోరూం ప్రారంభించినందుకు నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపి వారిని అభినందించారు. వినియోగదారులకు మెరుగైన సేవలు అందించి వారి మన్ననలు పొందాలని సూచించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు తుఫాన్ హెచ్చరిక మూవీ టీంను శాలువాలు కప్పి సత్కరించి సినిమా విజయవంతమవ్వాలని ఆకాంక్షించారు. అనంతరం నిర్వాహకులు మాట్లాడుతూ.. ప్రారంభోత్సవం సందర్భంగా మెన్స్ అండ్ ఉమెన్స్ ఫుట్ వేర్, క్లాతింగ్, యాక్సెసరీస్, బ్యాగులు, క్యాప్‌లు, గాగుల్స్, రెడీమేడ్ డ్రెస్సెస్, టవల్స్, డియోడరెంట్స్, తదితర అన్ని వస్తువులపై 40 శాతం తగ్గింపు ఇస్తున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని పరిసర ప్రాంత ప్రజలు కుటుంబ సమేతంగా వచ్చి సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏజీఎం లీలా ప్రసాద్, రామకృష్ణ, విష్ణు, పవన్, శేషగిరి, మయూరి, ఉద్యోగులు, సిబ్బంది, పాల్గొన్నారు.

# భారత సైన్యానికి సెల్యూట్ చేసి మద్దతు తెలిపిన ముస్లిం సోదరులు

**పాకిస్తాన్ కి వ్యతిరేకంగా నినాదాలు చేసి ప్లకార్డులు ప్రదర్శించి ఇండియన్ ఆర్మీ సైన్యానికి మద్దతు తెల్పిన ముస్లింలు**





నీలగిరి వార్త,హుజూర్ నగర్
ఉగ్రవాదుల దాడిలో మరణించిన వీర జవాన్లకు నివాళులర్పించి,వారి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థించారు ముస్లిం సోదరులు.

**జయహో ఆపరేషన్ సింధూర్**

సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ నియోజకవర్గ కేంద్రంలో ముస్లింల మత గురువు మౌలానా అబ్దుల్ రహీమ్ ఆధ్వర్యంలో శుక్రవారం హుజూర్ నగర్ పట్టణంలో ముస్లిం సోదరులు పాక్ ప్రేరేపిత ఉగ్రవాదులపై భారత సైన్యం భీకర పోరు చేసి ఉగ్రవాదులు అంతమొందించిన మన భారత సైనికులకు జాతీయ జెండా చేతబూని సంఘీభావం,మద్దతు తెలియజేసి సెల్యూట్ చేశారు.పహల్గాం అటాక్‌కు రివేంజ్ తీర్చుకుంది భారత్ అని,పాకిస్థాన్‌తో పాటు పాక్ ఆక్రమిత కశ్మీర్‌లోని 9 టెర్రరిస్ట్ క్యాంపులపై సక్సెస్‌ఫుల్‌గా అటాక్స్ చేసిందని, ఉగ్రవాదుల స్థావరాలపై క్షిపణి దాడులు చేసి జైషే మహ్మద్,లష్కరే తొయిబా లాంటి టెర్రర్ సంస్థలను చావుదెబ్బ తీసిందని, భారత్ పేరు చెబితే గజగజ వణికేలా చేసిందని,మెరుపు దాడులతో వందలాది మంది ఉగ్రవాదులను భారత భద్రతా బలగాలు మట్టుబెట్టాయని అన్నారు.

**ఇదీ భారత్ అంటే**

భారత్ తన మెసేజ్ ఏంటో గట్టిగా చాటిచెప్పిందని,ఒక దేశంగా మనమేంటో అందరికీ సుస్పష్టం చేశామంటూ కల్నల్ సోఫియా ఖురేషి,వింగ్ కమాండర్ వ్యోమికా సింగ్ ను ఆపరేషన్ సింధూర్ గురించి భద్రతా బలగాలకు చెందిన ఇద్దరు మహిళలు గురిపెట్టి ఉగ్ర స్థావరాలపై జరిపిన క్లిష్టమైన ఆపరేషన్ గురించి సోఫియా ఖురేషి,వ్యోమికా సింగ్ దేశ ప్రజలకు చక్కగా వివరించారని,ఇందులో సోఫియా ముస్లిం వర్గానికి చెందిన వ్యక్తిని,వ్యోమిక సిక్కు వర్గానికి చెందిన వారని, వీళ్లతో పాటు అదే వేదిక మీద పాల్గొన్న విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిస్రీ ఒక కశ్మీరీ పండిట్ కావడం విశేషం అన్నారు.అందుకే పహల్గాంలో టెర్రరిస్టులు మతం అడిగి మరీ కాల్చిచంపడాన్ని ఎత్తిచూపుతూ ఇండియాలో ఐక్యతను చాటిచెప్పేలా ఈ నిర్ణయం నిదర్శనమని ముస్లిం సోదరులు అన్నారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మైనార్టీ నాయకులు, మత పెద్దలు ఎండి అజీజ్ పాషా,షేక్ మన్సూర్ అలీ,ఎంఏ అబ్దుల్ మజీద్ భాయ్,బిక్కన్ సాహెబ్,నవాబ్ జానీ,ఎస్డి మున్న, నయీమ్ భాయ్,మిల్లు రహీం, రహమతుల్లా, యూసఫ్, మోయిన్, నాగుల్ మీరా, సద్దాం, జానీ, సోహెల్, అక్బర్ భాయ్,ఖయ్యూం భాయ్ తదితరులు పాల్గొన్నారు.

# మద్యం తాగి వాహనాలు నడుపుతూ పట్టుబడిన వారికి కౌన్సిలింగ్





నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి
వేములవాడ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో గత పది రోజులుగా నిర్వహించిన డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో పట్టుబడిన వాహనదారులకు శుక్రవారం పట్టణ పోలీస్ స్టేషన్ ఆవరణలో సీ.ఐ వీర ప్రసాద్ ఆధ్వర్యంలో కౌన్సిలింగ్ నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా మరోసారి మద్యం తాగి వాహనాలు నడపకుండా ఉండేందుకు తనిఖీల్లో పట్టుబడిన వారి చేత ప్రమాణం చేయించి అనంతరం వారికి రోడ్డు భద్రత నియమాలపై అవగాహన కల్పించడం జరిగింది. ఈ సందర్భంగా సీ.ఐ వీర ప్రసాద్ మాట్లాడుతూ మద్యం తాగి వాహనాలు నడిపిన 100మందికి కౌన్సిలింగ్ నిర్వహించడం జరిగిందని అన్నారు. మద్యం త్రాగి వాహనాలు నడుపుతూ ప్రమాదాలకు గురి కావద్దని వాహనదారులకు సూచించారు. మద్యం త్రాగి వాహనాలు నడుపుతూ పదే పదే పట్టుబడినా వారికి జరిమానాతో పాటు జైలు శిక్ష విధించడం జరుగుతుందని అన్నారు. కౌన్సిలింగ్ అనంతరం పట్టుబడిన వారినీ కోర్టులో హాజరు పరచనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఎస్సై రాజుతో పాటు సిబ్బంది పాల్గొన్నారు.

# హత్య కేసులో ఒకరికి జీవిత ఖైదు



కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:
వ్యక్తిని హత్య చేసిన కేసులో నిందితుడికి న్యాయమూర్తి జీవితఖైదు విధించినట్లు ఎస్పీ రాజేశ్ చంద్ర వెల్లడించారు. సదాశివనగర్‌కు చెందిన మాడల సతీష్‌ను అదే గ్రామానికి చెందిన గోల్కొండ రవికుమార్ 2020, జూలై7న బండరాయితో మోది హత్య చేశాడు. దీంతో కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టిన పోలీసులు, సాంకేతిక పరిజ్ఞానంతో నిందితుడు రవికుమార్‌ను గుర్తించి అరెస్ట్ చేశారు. అనంతరం కోర్టుకు ఆధారాలు సమర్పించారు. శుక్రవారం జిల్లా కోర్టులో కేసు తుది విచారణ చేపట్టారు. నేరం రుజువు కావడంతో నిందితుడు రవికుమార్‌కు జీవితఖైదుతో పాటు రూ.2వేల జరిమానా విధిస్తూ జిల్లా న్యాయమూర్తి వీఆర్ఆర్ వరప్రసాద్ తీర్పు ఇచిన్నట్లు ఎస్పీ వెల్లడించారు.

# భారత జాతీయ మహిళా సమాఖ్య దేవరకొండ నియోజకవర్గ నూతన ఎన్నిక




దేవరకొండ నీలగిరి వార్త
ఈనెల 6న దేవరకొండ పట్టణంలోని పల్లా పర్వత్ రెడ్డి భవన్లో జరిగిన భారత జాతీయ మహిళా సమాఖ్య దేవరకొండ నియోజకవర్గ జనరల్ బాడీ సమావేశంలో దేవరకొండ నియోజకవర్గ నూతన అధ్యక్షురాలుగా బొల్లె మంజుల(డిండి),ప్రధాన కార్యదర్శి లింగపల్లి అనిత (దేవరకొండ) ఏకగ్రీవంగా ఎన్నిక.

# జెసిబి డ్రైవర్‌కు బ్రెయిన్ స్ట్రోక్ పక్షవాతం

**హెల్పింగ్ హాండ్స్ అసోసియేషన్ 16000 అందజేత**

దేవరకొండ నీలగిరి వార్త



దేవరకొండకు చెందిన ఆకనోని గోవిందు భార్య యాదమ్మ పిల్లలు శివ, నందు గత 20సవత్సరాలుగా జేసీబీ నడు పుతు జీవితం సాగిస్తున్నాడు. అకస్మాత్తుగా బ్రెయిన్ స్ట్రోక్ పక్షవాతం వచ్చింది .గత రెండు రోజులుగా కోమాలోనే ఉన్నాడు. హైదరాబాద్ బిఎన్ రెడ్డి లోని లైఫ్ కేర్ హాస్పిటల్‌లో చేర్చడం జరిగింది. ఇప్పటికే స్తోమతకు మించిన ఖర్చు అవ్వడంతో దాతల సహకారం కోరుతూ హెల్పింగ్ హాండ్స్ అసోసియేషన్ ని సంప్రదించగానే శుక్రవారం హెల్పింగ్ హాండ్స్ అసోసియేషన్ సభ్యులు హైదరాబాద్ బి ఎన్ రెడ్డి లోని హాస్పిటల్ కి వెళ్లి 16000/- రూపాయలు అందించడం జరిగింది. సభ్యులు రెవత్ రెడ్డి, హరీష్ రెడ్డి, లింగా రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## మహారాణా ప్రతాప్ జయంతి ఉత్సవాలలో ప్రభుత్వ చీఫ్ విప్ మహేందర్ రెడ్డి , ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి





తాండూరు / మే 9 :
మహారాణా ప్రతాప్ జయంతి ఉత్సవాలలో ప్రభుత్వ చీఫ్ విప్ మహేందర్ రెడ్డి , ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి పాల్గొన్నారు. మహారాణా ప్రతాప్ జయంతి ఉత్సవాలను శుక్రవారం తాండూరులో జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ప్రభుత్వ చీఫ్ వీఫ్ మహేందర్ రెడ్డి, తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డిలు వేరు వేరుగా హాజరయ్యారు. వారు మాట్లాడుతూ ధైర్యానికి, దేశభక్తికి చిహ్నమైన మహారాణా ప్రతాప్ సింగ్ జన్మదినం అన్నారు. ఆయన మొఘల్ చక్రవర్తి అక్బర్‌తో పోరాడిన తీరు, రాజపుత్ వీరత్వానికి నిదర్శనంగా నిలుస్తుందన్నారు. మహారాణా ప్రతాప్ తన జీవితాంతం స్వాతంత్ర్యం కోసం పోరాడారని, ఆయన కథలు నేటికీ భారతీయులు అందరికి స్ఫూర్తినిస్తాయి అన్నారు ఈ కార్యక్రమంలో సూరజ్ సింగ్ ఠాకుర్, బషీరాబాద్ మాజీ ఎంపీపీ కరుణ అజయ్ ప్రసాద్, వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ పట్లోళ్ల బాల్ రెడ్డి, మాజీ మున్సిపల్ ఛైర్మన్ సునీత సంపత్ గారు, మాజీ కౌన్సిలర్ పట్లోళ్ళ నర్సింహులు, ఉమేష్ సింగ్ ఠాకుర్, గడ్డల రవీందర్, మాజీ సర్పంచ్ కేశవరావు, బిర్కెట్ రఘు,అయ్యుబ్, సంకేత్, తదితరులు పాల్గొన్నారు.

## వీర జవాన్ మురళీ నాయక్‌కు ఘన నివాళి అర్పించిన బంజారా నాయకులు



నీలగిరి వార్త, సూర్యాపేట:-
బంజారా ఐక్యవేదిక ఆధ్వర్యంలో శుక్రవారం జిల్లా కేంద్రంలోని కొత్త బస్టాండ్ వద్ద భారత్ పాకిస్తాన్ మధ్య సరిహద్దుల్లో సాగుతున్న భీకర పోరులో వీరమరణం పొందిన వీర జవాన్ మురళీ నాయక్ చిత్రపటానికి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆ సంఘం నాయకులు మాట్లాడుతూ దేశ రక్షణలో వీర జవాన్ మురళీ నాయక్ ప్రాణ త్యాగం మరువలేనిదని అన్నారు. దేశ సరిహద్దులో దేశ రక్షణకై ఆయన చూపిన ధైర్య సాహసాలు గర్వకారణమని కొనియాడారు. కులమతాలకు అతీతంగా ప్రజలందరూ ఏకమై పాకిస్తాన్ కు గుణపాఠం చెప్పాలని అన్నారు. వీర జవాన్ మురళీ నాయక్ ఆత్మకు శాంతి చేకూరాలని అన్నారు. ఆయన కుటుంబ సభ్యులకు అండగా నిలుస్తామన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ గిరిజన ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధారావత్ మోతిలాల్ నాయక్, జీ.మోతీలాల్ నాయక్, సైదా నాయక్, లింగా నాయక్, మంగ్తా నాయక్, మంగ్యా నాయక్, రాములు నాయక్, శ్రవణ్ నాయక్, దశరథ నాయక్,బిక్షం నాయక్, సేవ్యా నాయక్, దస్రు నాయక్, రాందాస్ నాయక్, రవీందర్ నాయక్, వాసు, దిలీప్,నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న పద్మశాలి యువజన సంఘం నాయకులు





గట్టుప్పల్ ,నీలగిరి వార్తా ప్రతినిధి ,మే 9:
గట్టుప్పల్ మండల కేంద్రానికి చెందిన నిరుపేద చేనేత కార్మికుడు చిలుకూరి అంజయ్య, సత్తయ్యకు ఉండటానికి ఇల్లు లేక బస్టాండ్ లో ప్రధాన కూడలిలో జీవనం కొనసాగిస్తున్నాడు. ఈ విషయమై గమనించిన పద్మశాలి సంఘం యువజన సంఘం నాయకులు వారికి ఉండడానికి ఇల్లు నిర్మించాలని నిశ్చయించుకొని సంఘం ఆధ్వర్యంలో డబ్బులు జమ చేసి వారికి ఉండడానికి ఒక రూము ఇల్లు నిర్మించి ఇచ్చారు.శుక్రవారం తాజా మాజీ జెడ్పిటిసి సభ్యుడు కర్నాటి వెంకటేశం చేతుల మీదుగా ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నామని జగన్నాథం, మాజీ జెడ్పిటిసి నామని గోపాల్, పద్మశాలి యువజన సంఘం అధ్యక్షుడు పున్న కిషోర్, సంఘం నాయకులు జల్లా అంజయ్య, పున్న ఆనంద్, నామని బుచ్చయ్య, కర్నాటి వెంకటేశం, తిరందాస్ ఆనంద్, చెరుపెల్లి సత్తయ్య, చిలుకూరి అంజయ్య, కర్నాటి లింగయ్య, సాంబయ్య, జగన్, కోటయ్య, సూరయ్య తదితరులు పాల్గొన్నారు.

## వరద ముంపు సమస్య నుండి శాశ్వత పరిష్కారం దిశగా చర్యలు



కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్

శేరిలింగంపల్లి నీలగిరి వార్త ప్రతినిధి
డివిజన్ అభివృద్ధిలో ఎలాంటి ఆటంకాలు లేకుండా ముందుకు పోతున్నామని శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ అన్నారు. నల్లగండ్ల చెరువు నుండి బిహెచ్ఇఎల్ చౌరస్తా ఇండియన్ గ్యాస్ గోడౌన్ నాలా వరకు ఎస్ ఎన్ డి పి అండర్ హై సిటి లో భాగంగా రూ. 28 కోట్లు 45 లక్షల రూపాయల వ్యయంతో నూతనంగా చేపడుతున్న ఓపెన్ డ్రైన్ ఆర్ సి సి బెడ్, సైడ్ వాల్స్ నిర్మాణం పనులను సంబంధిత జిహెచ్ఎంసీ అధికారులతో కలిసి శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ పర్యవేక్షించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ నాలాల విస్తరణ పనులతో లోతట్టు ముంపు ప్రాంతాలకు శాశ్వత ఉపశమనం అని పేర్కొన్నారు. %=జజ% బాక్స్ డ్రైన్ పనులు నాణ్యతతో నిర్మించాలని అధికారులను ఆదేశించారు. పనుల్లో జాప్యం జరగకుండా స్థానికవాసులకు ఇబ్బంది కలగకుండా రాబోయే వర్షాకాలంలోపు పరిసర ప్రాంతవాసులకు అందుబాటులోకి తీసుకువచ్చేలా కృషి చేస్తున్నామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టౌన్ ప్లానింగ్ అధికారులు అసిస్టెంట్ సిటీ ప్లానర్ వెంకట్ రమణ, డిప్యూటీ సిటీ ప్లానర్ తులసిరామ్, ఎస్ఎన్డిపి జిహెచ్ఎంసీ డిఈ దీరజ్, ఎఈ యుగేందర్, టీపిఎస్ జీషన్ కొయ్యాడ లక్ష్మణ్ యాదవ్, సుభాష్, సాయి, రమేష్, శశి, పాములేటి యాదవ్, వంశీ, హరీష్ స్థానికవాసులు తదితరులు పాల్గొన్నారు.

## ధన బోయిన మల్లేష్ యాదవ్ ఉద్యోగ విరమణ క్రిసిర పుట్టినరోజు కార్యక్రమం

### పాల్గొన్న బీసీ ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు భేరి రామచందర్ యాదవ్

శేరిలింగంపల్లి నీలగిరి వార్త ప్రతినిధి



హైదరాబాద్ ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్ న్యూ గచ్చిబౌలి గౌలిదొడ్డి విప్రో సర్కిల్ రోడ్ హ్యుందాయ్ కార్ షోరూమ్ వెనకాల ఎస్ఆర్ కన్వెన్షన్ హాల్లో ధన బోయిన మల్లేష్ యాదవ్ ఉద్యోగ విరమణ కార్యక్రమం వారి ముద్దుల మనవరాలు క్రిసిర పుట్టినరోజు ఫంక్షన్ నిర్వహించడం జరిగింది. మే 2025 ఆరవ తేదీన ధన బోయిన రమ్య వికేష్ యాదవుల ముద్దుల కూతురు క్రిసిర పుట్టినరోజు ధన బోయిన శారద మల్లేష్ యాదవుల ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది.ఈ ఈ కార్యక్రమంలో బీసీ ఐక్యవేదిక వేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్ పాల్గొని క్రిసిర కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసి అదే క్రమంలో ధనభోయిన మల్లేష్ యాదవ్ కు ఉద్యోగ విరమణ శుభాకాంక్షలు తెలియజేశారు. చిన్నారి క్రిసీరా ను ఉన్నత శిఖరాలను ఎదగాలని హాయిగా ఆడుతూ పాడుతూ పెరగాలని తల్లిదండ్రుల పేరు నిలబెట్టాలని ఆశీర్వదించారు. ఉద్యోగ విరమణ పొందిన రాష్ట్ర బీసీ నాయకులు సెంట్రల్ యూనివర్సిటీ హైదరాబాద్ ఎంప్లాయ్ అసోసియేషన్ కీలక పాత్ర పోషించారు ఎంప్లాయ్ ఇలా న్యాయమైన డిమాండ్ల కోసం ఎన్నో పోరాటాలు చేశారు శ్రీ ధన బోయిన మల్లేష్ యాదవ్ గారి సేవలను కొనియాడారు. సెంట్రల్ యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్ ఉద్యోగ సంఘాల మాజీ అధ్యక్షులు దానబోయిన పరశురాం యాదవ్, ఉద్యోగ సంఘాల సీనియర్ నాయకులు మురళి యాదవ్, పాములేటి యాదవ్, మేకల కృష్ణ యాదవ్, సోమయ్య యాదవ్, బండా యాదయ్య యాదవ్, నాగపురి కృష్ణ యాదవ్, నాగపురి అశోక్ యాదవ్, దానబోయిన కుటుంబ సభ్యులు బంధుమిత్రులు శ్రేయోభిలాషులు సెంట్రల్ యూనివర్సిటీ ఉద్యోగ సంఘాల నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు.

## కొండమల్లేపల్లి మండలంలో ఎక్సైజ్ దాడులు





47 లీటర్ల నాటు సారా పట్టివేత

### 600 లీటర్ల నాటు సారా ధ్వంసం నలుగురు అరెస్ట్ కేసు నమోదు

దేవరకొండ నీలగిరి వార్త
అసిస్టెంట్ ఎన్ఫోర్మెంట్స్ నల్గొండ ఆదేశాల మేరకు దేవరకొండ ఎక్సైజ్ ఎస్ హెచ్ ఓ ఆధ్వర్యంలో కొండమల్లేపల్లి మండలంలో శుక్రవారం దాడులు నిర్వహించి మేఘ్యా తండా ఆంబో తండా బండమీ తండా పస్య తండా లలో 47 లీటర్ల నాటు సారా 6 లీటర్ల నాటు సారాను ధ్వంసం చేయడంతో పాటు నలుగురిని అరెస్టు చేసినట్లు ఎక్సైజ్ ఎస్ హెచ్ ఓ శ్రీనివాస్ నాయక్ తెలిపారు. ఈ దాడులలో అసిస్టెంట్ ఎన్ఫోర్మేన్స్ నల్గొండ డి టి ఎఫ్ నల్గొండ అధికారులతో పాటు ఎక్సైజ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కలకోవ గ్రామంలో ముమ్మరంగా ఉపాధి హామీ పనులు



### ఉపాధి హామీ పనులను ఆకస్మికంగా తనిఖీ చేసిన డిప్యూటీ సీఈవో మండలప్రత్యేకఅధికారి బి శిరీష" ఎంపీడీవో రమేష్ దీన్ దయాల్

మునగాల ప్రతినిధి (పాతకోట్ల నాగరాజు) నీలగిరివార్త:
మునగాల:మండలపరిధిలోని కలకోవ గ్రామంలో 2025u 26 సంవత్సరానికి సంబంధించిన ఉపాధి హామీపనులు ముమ్మరంగా కొనసాగుతున్నాయి, ఉపాధి హామీ పనులు జరిగే ప్రదేశానికి జిల్లా డిప్యూటీ సీఈవో మండల ప్రత్యేక అధికారి బి శిరీష, ఆకస్మికంగా తనిఖీచేశారు, ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ,ఉపాధిహామీ కూలీలకు పనులు నిర్వహిస్తున్నట్లు సంబంధిత అధికారులు, ఉపాధి హామీ కూలీలకు పనులు నిరంతరం కొనసాగుతున్నప్పటికీ, పనిచేసే కొద్ది మీకు డబ్బులు వస్తాయని, కూలీలు అధిక సంఖ్యలో హాజరై, ఉపాధిహామీ పనులను ఎప్పటికప్పుడు క్షేత్రస్థాయి సిబ్బందితో పాటు మండలస్థాయిఅధికారులు కూడా పర్యవేక్షణచేయాలని వారు సూచించారు, అయినప్పటికీ ఎండలు తీవ్రంగాఉన్నందున ప్రభుత్వ నిబంధనల మేరకు ఉపాధిహామీ పనుల వద్ద సకాలానికి కూలీలు హాజరుకావాలని ఒకరికి బదులు మరొకరు పనులకు హాజరు కావద్దని ముందుగానే క్షేత్రస్థాయి సిబ్బంది ఉపాధిహామీ కూలీలకు, తెలియజేయాలనిఅన్నారు, ఏ రోజు కా రోజు పనులకు హాజరైన కూలీల ఫోటోలను, హాజరు పట్టికను ఆన్లైన్లో నమోదు చేస్తున్నట్లు క్షేత్రస్థాయి సిబ్బంది ఫీల్డ్ అసిస్టెంట్ దొడ్డారపు నాగేశ్వరరావు తెలిపారు. అనంతరం కూలీలకు ఓ.ఆర్.ఎస్.ప్యాకెట్లు కూలీలకు పంపిణీ చేశారు,ఈకార్యక్రమంలో ఎంపీడీవో రమేష్ దీన్ దయాల్, ఏపీవో శైలజ,గ్రామపంచాయతీ దొంగరి సైదులు, ఫీల్డ్ అసిస్టెంట్ దొడ్డారపు నాగేశ్వరరావు,ఆశ వర్కర్ మరియమ్మ,ఉపాధి కూలీలు తదితరులుపాల్గొన్నారు.

## రాజపుత్‌లను కేంద్రం ఓబీసీ జాబితాలో చేర్చాలి



తాండూరు / మే 9 :
రాజపుత్ లను కేంద్రం ఓబీసీ జాబితాలో చేర్చాలని బిసి కమిషన్ మాజీ సభ్యులు శుభ ప్రద్ పటేల్ అన్నారు. శుక్రవారం తాండూరులో శ్రీ మహారణ ప్రతాప్ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. రాజపుత్ సమాజం అధ్యక్షుడు దిలీప్ సింగ్ ఠాకూర్ ఆధ్వర్యం లో జరిగిన ఈ కార్యక్రమంలో బిసి కమిషన్ మాజీ సభ్యులు శుభ ప్రద్ పటేల్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహారాణ ప్రతాప్ సింగ్ పోరాట స్ఫూర్తి నేటి భారత దేశా సమాజానికి ఆదర్శమన్నారు. ఆయన చేసిన సేవలు మరువలేనిది అన్నారు. కేంద్రం వెంటనే రాజపుత్ సమాజాన్ని కేంద్ర ఓబీసీ జాబితాలో చేర్చాలని ఈ సందర్భంగా శుభప్రద్ పటేల్ ప్రభుత్వానికి డిమాండ్ చేశారు.

## బాధిత కుటుంబాలకు ఎల్ఓసీ అందించిన ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి



తాండూరు / మే 9 :
అన్నారోగ్యంతో బాధ పడుతూ చికిత్స పొందుతున్న కుటుంబాలకు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి ఎల్ ఓ సి లు అందజేశారు.అనారోగ్యంతో హైదరాబాద్‌లోని నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న యాలాల్ మండలం రాఘవపూర్ వాస్తవ్యులు మ్యాతరి అనంతయ్య కు రూ. 2,50,000/- (రెండు లక్షల యాభై వేలు),పగిడ్యాల్ గ్రామ వాస్తవ్యులు నేతి వెంకటమ్మ కు రూ. 2,50,000/- ఎల్ఓసీ మంజూరు చేయించి స్థానిక నాయకులతో కలిసి వారి కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి చెక్కులను అందజేశారు.

## శుభ కార్యాలో పాల్గొన్న ప్రభుత్వ చీఫ్ వీఫ్ మహేందర్ రెడ్డి



తాండూరు / మే 9 :
తాండూరులో జరిగిన వివిధ శుభ కార్యాలో ప్రభుత్వ చీఫ్ వీఫ్ పట్నం మహేందర్ రెడ్డి పాల్గొన్నారు. శుక్రవారం తాండూరు డివిజన్ పరిధిలోని తాండూరు, యాలాల, తాండూరు పట్టణం లో జరిగిన వివాహాలకు మహేందర్ రెడ్డి హాజరై ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో గడ్డల రవీందర్, కేశవరావ్, తదితరులు పాల్గొన్నారు.

## ఆపరేషన్ సింధూర్ విజయంపై ర్యాలీ



దేవరకొండ నీలగిరి వార్త
కాశ్మీర్లోని పహల్గాం పర్యటకులపై పాకిస్తాన్ ఉగ్రవాదులు విచక్షణ రహితంగా దాడి చేసి చంపడాన్ని నిరసిస్తూ భారత ప్రభుత్వం ఆపరేషన్ సింధూర్ పేరిట మహిళ మణులతో ఆపరేషన్ సిందూర్ విజయవంతంగా పూర్తి చేయడం జరిగిందని దేవరకొండకు చెందిన ఆర్మీ జవాన్ జక్కుల శ్రీనయ్య అన్నారు. ఈ సందర్భంగా ఆయన శుక్రవారం జాతీయ జెండాలను చేతబ్బూని ఆపరేషన్ సింధూర్ సక్సెస్ లో ఇండియన్ ఆర్మీ మహిళ సోఫియా ఖురేషి వైమానిక దళానికి చెందిన మహిళ వింగ్ కమాండర్ వ్యోమిక సింగ్ లను అభినందిస్తూ మీనాక్షి సెంటర్ నుండి బస్టాండ్ వరకు ఫ్లెక్సీ ని చేతభూని ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్పోర్ట్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఎన్ వి టి , కొండ్ర సుజిత్ యాదవ్, మద్దిమడుగు క్రాంతి, నల్ల నరసింహ, యువకులు తదితరులు పాల్గొన్నారు.

